ప్రజాశక్తి
శుక్రవారం 17 మార్చి 2023
5
కర్నూలు

అరకొరగా కేటాయింపులు

- సాగు నీటి ప్రాజెక్టులకు నామమాత్రంగా కేటాయింపులు - వైద్యం, పర్యాటకానికి శూన్యం
- జిల్లా వాసులను నిరాశ పరిచిన రాష్ట్ర బడ్జెట్

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

ఈ ఏడాది రాష్ట్ర బడ్జెట్ కూడా జిల్లా వాసులను నిరాశపరిచింది. సాగునీటి ప్రాజెక్టులకు నామమాత్రపు కేటాయింపులతో సరిపెట్టారు. పర్యాటక, వైద్య రంగాలకు కేటాయింపులు శూన్యం. ఎన్నికల నేపథ్యంలో విద్యా రంగానికి అంకెల్లో కేటాయింపులు చూపారు...

రాష్ట్ర బడ్జెట్‌ను ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి గురువారం శాసనసభలో ప్రవేశపెట్టారు. ఈ బడ్జెట్‌లో ఉమ్మడి కర్నూలు జిల్లాకు అరకొరగా నిధులను కేటాయించారు. సాగునీటి ప్రాజెక్టులకు నామమాత్రంగా నిధులను కేటాయించారు. తుంగభద్ర ఎల్ఎల్‌సికి రూ.80.93 కోట్లు, సిద్ధాపురం ఎత్తిపోతల పథకానికి రూ.8 కోట్లు, కెసి కెనాల్ కాలువల నిర్వహణ, మరమ్మతు పనుల కోసం రూ.225.22 కోట్లు, ఎస్ఆర్‌బిసి పనుల కోసం రూ.42.75 కోట్లు, గురు రాఘవేంద్ర ఎత్తిపోతల పథకానికి రూ.24.64 కోట్లను కేటాయించారు. 68 చెరువులను నింపే పథకానికి రూ.56.50 కోట్లు కేటాయించారు. మొత్తంగా కర్నూలు జిల్లా సాగునీటి ప్రాజెక్టులకు రూ.594.56 కోట్లు కేటాయించినట్లు బడ్జెట్‌లో పేర్కొన్నారు. విద్యా రంగానికి కూడా నామమాత్రంగా అంకెల్లో కేటాయింపులను చూపారు. క్లస్టర్ యూనివర్సిటీ భవనాల నిర్మాణానికి రూ.32.83 కోట్లు, రాయలసీమ యూనివర్సిటీకి రూ.7.93 కోట్లు, అబ్దుల్ హక్ ఉర్దూ యూనివర్సిటీకి రూ.5 కోట్లను కేటాయించారు. వైద్యం, పర్యాటక రంగానికి ప్రసిద్ధి చెందిన కర్నూలు జిల్లాకు ఆ రంగాల్లో ఎలాంటి కేటాయింపులూ చేయలేదు. ఇలా నామమాత్రపు కేటాయింపులతో జిల్లా వాసులను ఈ ఏడాది రాష్ట్ర బడ్జెట్ నిరాశపరిచింది.

గతి లేని గుండ్రేవుల : కర్నూలు, కడప జిల్లాలకు మేలు కలిగేలా రూపొందించిన గుండ్రేవుల ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించి ఈ బడ్జెట్‌లో ఎలాంటి నిధులనూ కేటాయించలేదు. చర్యలేవీ ఇప్పటి వరకూ మొదలు కాలేదు. కర్నూలు జిల్లా సుంకేసుల దగ్గర తుంగభద్ర నదిపై 1.20 టిఎంసిల సామర్థ్యంతో 1865లో అప్పటి పాలకులు సుంకేసుల జలాశయాన్ని నిర్మించారు. ఈ బ్యారేజీకి అనుసంధానంగా కర్నూలు-కడప (కెసి) కాలువ నిర్మించారు. జల రవాణా కోసం నిర్మించిన కాలువను స్వాతంత్ర్యం అనంతరం సాగునీటి కాలువగా మార్చారు. కర్నూలు జిల్లాలోని సి.బెళగల్, నందవరం,



తెలంగాణలోని రాజోలి ప్రాంతాల్లో ఈ ప్రాజెక్టును నిర్మించేందుకు అధికారులు ప్రణాళికలు రూపొందించారు. గుండ్రేవుల జలాశయం నిర్మాణం జరిగితే 20 టిఎంసిలు నిల్వ చేయనున్నారు. వరద లేని సమయంలోనూ ఈ నీటిని వాడుకోవచ్చు.

ఉత్తిపోతలుగానే వేదవతి ఎత్తిపోతలు : కరువుకు నిలయమైన ఆలూరు ప్రాంతంలో పొలాలు పచ్చబడాలన్న ఉద్దేశంతో వేదవతి నది పరిధిలో నిర్మించిన ఎత్తిపోతలు ఉత్తిపోతలుగా మారాయి. వేదవతి నది పరిధిలో అమృతాపురం, జె.హోసళ్లి, సిద్ధాపురం వద్ద మూడు ఎత్తిపోతల పథకాలు నిర్మించారు. 2008లో మంత్రి మారెప్ప హయాంలో వీటిని చేపట్టారు. నిర్వహణలో లోపాలు అధికారులు, పాలకులు పట్టించుకోకపోవడంతో పథకాలు ఏడాదికే నిరుపయోగంగా మారాయి. పథకం ప్రారంభంలో వేసిన గొట్టాలు దెబ్బతిన్నాయి. ఒక్కో ఎత్తిపోతల కింద 500 నుంచి 600 ఎకరాల ఆయకట్టు ఉంది.

వలస నివారణ చర్యలు శూన్యం : ఏళ్లు గడుస్తున్నా జిల్లాలోని పశ్చిమ ప్రాంతంలో వలస వెతలు తప్పడం లేదు. ఉన్న ఊళ్లో ఉపాధి లేకపోవడంతో పొట్ట చేతపట్టుకుని ఇతర పట్టణాలకు, నగరాలకు తరలిపోతున్నారు. కోసిగి, ఎమ్మిగనూరు, మంత్రాలయం, ఆదోని, హోళగుంద, ఆలూరు, కోడుమూరు మండలాల నుంచి ఈ ఏడాది కూడా వలసలు ప్రారంభమయ్యాయి. తెలంగాణ, బెంగళూరు, గుంటూరు, ముంబయిలకు తరలివెళ్లారు. ఈ ఏడాది జిల్లావ్యాప్తంగా 40వేల మందికి పైగా వలస వెళ్లారు. వలస నివారణకు చర్యలు చేపట్టే అంశాన్ని ఈ బడ్జెట్‌లో ప్రస్తావించలేదు.

ప్రజా వ్యతిరేక బడ్జెట్

బడ్జెట్ కేటాయింపులు చూస్తే రాష్ట్ర అభివృద్ధి పట్ల గాని, నిరుద్యోగులకు ఉపాధి కల్పించే దానిపై, కార్మికుల సంక్షేమ పట్ల గాని, పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టు పట్ల గాని ఈ ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి లేదనేది చాలా స్పష్టంగా అర్థం అవుతుంది. కర్నూలు జిల్లాలో సాగునీటి వనరులులేక లక్షల మంది వలసలు వెళ్తుంటే ఈ ప్రభుత్వానికి ఏమీ పట్టట్లేదు. పారిశ్రామిక అభివృద్ధి గురించి గాని, రైతులకు గిట్టుబాటు ధర కల్పించే విషయంలో గాని ఈ బడ్జెట్లో కేటాయింపులు ఏ మాత్రం లేవు. ఇది నవ రత్నాలు పేరు చెప్పి ప్రజలను మోసం చేసే బడ్జెట్ తప్ప రాష్ట్ర అభివృద్ధికి గాని, ప్రజల సంక్షేమానికి, నిరుద్యోగ పరిష్కారానికి చూసే పరిస్థితి కాదు.

- డి.గౌస్ దేశాయ్, సిపిఎం జిల్లా కార్యదర్శి.

అంకెల గారడీ

బడ్జెట్ అంకెల గారడీగా ఉంది. బడ్జెట్లో సంక్షేమానికి నవరత్నాలకు నిధుల కేటాయింపులు చేసినప్పటికీ అభివృద్ధిని పూర్తిగా విస్మరించినట్లు స్పష్టంగా అర్థమవుతుంది. సాగునీటి పారుదల ప్రాజెక్టులకు, వ్యవసాయానికి అరకొర నిధులు కేటాయింపులు చేసి చేతులు దులుపుకున్నారు. వేదవతి, గుండ్రేవుల ప్రాజెక్టు, ఆర్‌డిఎస్ కుడికాలువ, సిద్దేశ్వరం అలుగు, తదితర సాగునీటి పారుదల ప్రాజెక్టులకు నిధుల కేటాయింపులు చేయకపోవడం చాలా బాధాకరం. పశ్చిమ ప్రాంతం ఆదోని, పత్తికొండ డివిజన్లు పూర్తిగా వెనుకబడిన క్షామ పీడిత ప్రాంతాలుగా ఉన్నాయి. ఆ ప్రాంత అభివృద్ధికి కేటాయింపులు లేకపోవడంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బడ్జెట్లో సవరణలు చేసి సాగునీటి పారుదల ప్రాజెక్టులకు 15 శాతం, పశ్చిమ ప్రాంత అభివృద్ధికి నిధులు కేటాయించాలి.

- బి.గిడ్డయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి.

మధుసూదన్‌కు డిక్లరేషన్ ఫారం అందజేస్తున్న ఎన్నికల రిటర్నింగ్ అధికారి

విజేత మధుసూదన్

- స్థానిక సంస్థల ఎమ్మెల్సీ స్థానం వైసిపి కైవసం

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

ఉమ్మడి కర్నూలు జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ స్థానాన్ని వైసిపి దక్కించుకుంది. ఈ స్థానానికి ఈ నెల 13న ఎన్నిక నిర్వహించగా గురువారం కర్నూలు సిల్వర్ జూబ్లీ కళాశాలలో ఓట్ల లెక్కింపు చేపట్టారు. కర్నూలు జిల్లాలోని కర్నూలు, ఆదోని, పత్తికొండ, నంద్యాల జిల్లాలోని నంద్యాల, ఆత్మకూరు, డోన్ ఆర్‌డిఒ కార్యాలయాల్లో పోలింగ్ నిర్వహించగా రెండు టేబుళ్లగా వాటిని లెక్కింపు చేపట్టారు. తొలుత రిటర్నింగ్ అధికారి, జెసి రామసుందర్ రెడ్డి సమక్షంలో స్ట్రాంగ్ రూమును తెరచి బ్యాలెట్ బాక్సులను లెక్కింపు కేంద్రానికి తీసుకొచ్చారు. ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రక్రియను ప్రారంభించారు. లెక్కింపు ప్రక్రియను కలెక్టర్ పి.కోటేశ్వరరావు, ఎన్నికల అబ్జర్వర్ ఎంఎం.నాయక్, కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఎ.భార్గవ్ తేజ, రిటర్నింగ్ అధికారి రామసుందర్ రెడ్డి పర్యవేక్షించారు. మొత్తం 1136 ఓట్లు పోలుకాగా వాటిలో 53 ఓట్లను చెల్లనివిగా ప్రకటించారు. వైసిపి అభ్యర్థి డాక్టర్ ఎ.మధుసూదన్‌కు 988 ఓట్లు పోలయ్యాయి. స్వతంత్ర అభ్యర్థి మోహన్ రెడ్డికి 85 ఓట్లు, మరో స్వతంత్ర అభ్యర్థి భూమా వేణుగోపాల్ రెడ్డికి 10 ఓట్లు పోలయ్యాయి. మధుసూదన్ గెలుపొందినట్లు రిటర్నింగ్ అధికారి ప్రకటించారు. ఆదోని ఎమ్మెల్యే, కర్నూలు మేయర్ బివై.రామయ్య సమక్షంలో మధుసూదన్ డిక్లరేషన్‌ను అందుకున్నారు. అనంతరం మధుసూదన్ మీడియాతో మాట్లాడుతూ... తనకు ఓటు వేసి గెలిపించిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. వైసిపి ప్రజాప్రతినిధుల సంఖ్య కన్నా తమకు ఎక్కువ ఓట్లు వచ్చాయని, టిడిపి ప్రజాప్రతినిధులు కూడా ఓట్లు వేసి గెలిపించారని తెలిపారు. ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి, మేయర్ బివై.రామయ్య మాట్లాడుతూ టిడిపి నేరుగా అభ్యర్థిని పోటీలో నిలపకుండా స్వతంత్ర అభ్యర్థికి మద్దతిచ్చిందని అన్నారు. జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలే గెలిపించాయని తెలిపారు.

ప్రలోభాలతో గెలిచారు : మోహన్ రెడ్డి

స్వతంత్ర అభ్యర్థి మోహన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ... ప్రలోభాలతోనే వైసిపి అభ్యర్థిని గెలిపించారని అన్నారు. దీనిపై న్యాయపరంగా పోరాటం చేస్తామన్నారు. ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులకు 95 ఓట్లు రావడం తమకు గర్వంగా ఉందన్నారు. తమకు మద్దతు తెలిపిన సర్పంచుల సంఘానికి ధన్యవాదాలు తెలిపారు.

నిరీక్షణతో వరించిన ఎమ్మెల్సీ పదవి

డాక్టర్ మధుసూదన్ మొదటి నుంచి సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ వాల్మీకి విగ్రహాల ఏర్పాటుకు తన వంతు సహాయ, సహకారాలు అందిస్తూ ముందుకు సాగుతున్న తరుణంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్ రెడ్డి బోయ సామాజిక వర్గానికి ఆదోని డివిజన్‌లో వాల్మీకులు అధిక సంఖ్యలో ఉండడంతో అప్పట్లో ఎమ్మెల్యే టిక్కెట్‌ను డాక్టర్ మధుసూదన్‌కు కేటాయించారు. చివరి నిమిషంలో స్థానిక నాయకులు దళవాయి రామయ్యకు మంత్రాలయం ఎమ్మెల్యే టికెట్ కేటాయించారు. అప్పటి నుంచి వైఎస్.రాజశేఖర్ రెడ్డికి అనుకూలంగా ఉంటూ, ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి గెలుపునకు కృషి చేశారు. 2009లో డాక్టర్ మధుసూదన్‌కు వైద్య విధాన పరిషత్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా ఖరారు చేశారు. అంతలోనే డాక్టర్ వైఎస్.రాజశేఖర్ రెడ్డి మరణించడంతో ఆ పదవి ఆయనకు దక్కలేదు. అనంతరం వైఎస్.జగన్మోహన్ రెడ్డి వైసిపి స్థాపించిన నేపథ్యంలో ఓదార్పు యాత్ర తరుణంలో ఇంటికి వచ్చి డాక్టర్ మధుసూదన్‌కు భరోసా కల్పించారు. వైసిపి అధికారం చేపట్టిన తర్వాత డాక్టర్ మధుసూదన్‌కు బోయ వాల్మీకి కార్పొరేషన్ ఛైర్మన్ పదవి అప్పగించారు. రెండేళ్లకుపైగా ఛైర్మన్‌గా కొనసాగుతూ ఇప్పుడు ఎమ్మెల్సీ పదవి వరించింది.

అమ్మాయిలను చదివించాలి

- మహిళా కమిషన్ సభ్యురాలు డాక్టర్ ఎస్‌కె.రుక్యాబేగం

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ప్రతి తల్లిదండ్రులు వారి అమ్మాయిలను అబ్బాయిలతో సమానంగా చదివించాలని ఆంధ్ర ప్రదేశ్ మహిళా కమిషన్ సభ్యురాలు డాక్టర్ ఎస్ కె. రుక్యాబేగం సూచించారు. గురువారం నగరంలోని టిజివి కళాక్షేత్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకల సందర్భంగా జోనల్ స్థాయి 'నీటి వినియోగంలో మహిళల పాత్ర' వర్క్ షాప్ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ సభ్యురాలు డాక్టర్ ఎస్‌కె .రుక్యా బేగం, ఐసిడిఎస్ ఆర్జెడి ఎ. పద్మజ, ఐసిడిఎస్ పిడి ఉమామహేశ్వరి, పాల్గొన్నారు. మహిళా కమిషన్ సభ్యులు మాట్లాడుతూ ప్రతి తల్లిదండ్రులు వారి అమ్మాయిలను అబ్బాయిలతో సమానంగా చదివించాలని ఒక్కరు తక్కువ ఒక్కరూ ఎక్కువ కాకుండా అబ్బాయిలతో పాటు అమ్మాయిలకు కూడా ఇంట్లో పనులు నేర్పించాలని అన్నారు. మహిళలు ఆరోగ్య విషయాలపై దృష్టి పెట్టాలన్నారు. మహిళలు ఆర్థికంగా బలపడి ఇంటికే పరిమితం కాకుండా ఇంటి పనులతో పాటు ఆర్థిక కార్యక్రమాలలో పాల్గొనడం వల్ల పని భారం పెరుగుతుందన్నారు. అందుకే తప్పనిసరి మొదటి ప్రాధాన్యత మహిళలు ఆరోగ్యం పై శ్రద్ధ చూపాలన్నారు.ప్రస్తుత ప్రధాన సమస్య మహిళలలో గర్భిణీ స్త్రీలలో అధిక రక్తహీనత ఉంటుందన్నారు. గోరుముద్ద పౌష్టికాహారం వంటివి పొంది బయటపడాలని సూచించారు. బాల్యవివాహాలు నియంత్రించాలని తల్లిదండ్రులకు సూచించారు. గత నాలుగు నెలలలో హై రిస్క్ గర్భవతులను ప్రసవ సమయానికి ఏడు రోజులు ముందే ప్రభుత్వమే ఆసుపత్రులకు తరలించి వైద్యం అందించాలన్నారు. ఐసిడిఎస్ ఆర్జెడి పద్మజ మాట్లాడుతూ మహిళలను ప్రోత్సహించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందన్నారు. పట్టణాలలో ప్రతి ఇంటికి ట్యాప్ ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారని ఈ నీటిని వృథా చేయకుండా వాడుకోవాలన్నారు. నీటిని పొదుపుగా వాడుతే నీటి వనరులను సంరక్షించిన వారమవుతామని అన్నారు. ఆర్డబ్ల్యూఎస్ అధికారులు నీటి వనరుల సంరక్షణ, నీటి వనరు వాడకంపై హాజరైన మహిళలకు క్షుణ్ణంగా తెలిపారు. అనంతరం హాజరైన మహిళల చేత నీటి సంరక్షణపై కమిషన్ సభ్యురాలు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్యామలాదేవి, కర్నూలు, నంద్యాల, అనంతపురం, సత్యసాయి జిల్లా, కడప, తిరుపతి, ఆరు జిల్లాల మహిళా అధికారులు, స్వచ్ఛంద సంస్థల మహిళలు పాల్గొన్నారు.

సదస్సును ప్రారంభిస్తున్న మహిళా కమిషన్ సభ్యులు, ఐసిడిఎస్ ఉన్నతాధికారులు

సిఐటియు ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా

ఎ1ఏజెన్సీ అవినీతిని అరికట్టాలి : సిఐటియు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో పారిశుధ్య కార్మికులుగా పనిచేస్తున్న కె.లక్ష్మి, జి. కళ్యాణ్ కుమార్‌ను విధుల్లోనికి తీసుకోవాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. ఆస్పత్రిలో ఎ1 ఏజెన్సీ అవినీతిని అరికట్టాలని వారు డిమాండ్ చేశారు. గురువారం కలెక్టరేట్ గాంధీ విగ్రహం సమీపంలో సిఐటియు నగర కమిటీ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. సిఐటియు ఉపాధ్యక్షులు కె. రామకృష్ణ అధ్యక్షతన జరిగిన ధర్నాలో నగర ప్రధాన అధ్యక్ష కార్యదర్శులు అబ్దుల్ దేశాయ్, విజయ్, ఉపాధ్యక్షులు రాజశేఖర్ మాట్లాడారు. కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో హాస్పిటల్లో పరిశుభ్రంగా ఉంచడానికి ఎ1 ఏజెన్సీ సబ్ కాంట్రాక్టు శ్రీనివాసరెడ్డి విధులు నిర్వహిస్తున్నారన్నారు. పారిశుధ్య కార్మికులకు అగ్రిమెంట్ ప్రకారం రూ.16 వేలజీతం, ఇఎస్ఐ, పిఎఫ్, జీతంతో కూడిన వారాంతపు సెలవులు, వర్క్ మెటీరియల్, సేఫ్టీ మెటీరియల్ సక్రమంగా ఇవ్వడం లేదన్నారు. అధికారులు మెప్పుకోసం హాస్పటల్లో పనిచేయాల్సిన పారిశుధ్య కార్మికులను అధికారుల ఇండ్ల దగ్గర పనిచేస్తున్నారని విమర్శించారు. ఏజెన్సీ వారితో మామూళ్లకు అలవాటు పడిన హాస్పిటల్ అధికారులు ఏజెన్సీ మోసాలను అరికట్టడం లేదన్నారు. కార్మికులు హక్కులు, జీతాల కోసం పోరాడుతున్నందున కార్మికులను అకారణంగా విధుల నుండి తొలగించారన్నారు. తొలగించిన పారిశుధ్య కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని, ఏజెన్సీ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సివిల్ సప్లయ్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.కృష్ణ, మహమూద్, సోలమన్‌రాజు, డి.కుమార్ శ్రీధర్, నాగరాజు, మాసూం, అశోక్, లక్ష్మన్న నాగరాజు, మధు, అయ్యన్న, మద్దయ్య , కార్మికులు పాల్గొన్నారు.

కొత్తకోటలో అక్రమ లే అవుట్ తనిఖీ

ప్రజాశక్తి-సి బెళగల్

సి బెళగల్ మండలం కొత్తకోటలో కొందరు దౌర్జన్యకారులు అనుమతి లేకుండా వేసిన లే అవుట్ ను ఎంపిడిఒ రాముడు గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అక్రమ లేఅవుట్‌లో స్థలాలు కొన్నా, అమ్మినా చెల్లవని అన్నారు. పంచాయతీ పరిధిలోకి రావని ప్రభుత్వం సౌకర్యాలు కల్పించుటకు వీలు కాదని అన్నారు. అనుమతి తప్పనిసరిగా పొందాలని అలా కానిచో చర్యలు తప్పవన్నారు.

డిసిసి అధ్యక్షుడుకి ఘనంగా సన్మానం

ప్రజాశక్తి- కర్నూలు కలెక్టరేట్

అఖిల భారత కాంగ్రెస్ కమిటీ సభ్యులుగా నియమితులైన కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎం.సుధాకర్ బాబు కు గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. స్థానిక డిసిసి కార్యాల యంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అన్ని విధాలుగా కృషి చేస్తానని పేర్కొన్నారు. సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ మాలకొండయ్య టెలికాం రిటైర్డ్ జిఎం పిఎస్ జాన్ , మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఖాజా ఖాన్ , ఆదోని నియోజకవర్గ ఇన్చార్జి దేవిశెట్టి ప్రకాష్, డిసిసి ప్రధాన కార్యదర్శి కాశీం వలి, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు నూర్ అహ్మద్ ఎస్‌సి వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గోనం నాగరాజు అధ్యక్షులు వెంకటేశ్వర్లు సి.సుంకన్న, సుంకన్న , సంజీవ్ పాల్గొన్నారు.

ఎఐసిసి మెంబర్ సుధాకర్ బాబును సన్మానిస్తున్న అభిమానులు

అక్రమ తవ్వకాలపై విచారణ చేయాలి

19, 20 తేదీ లలో శకునాల సచివాలయం వద్ద దీక్షలు

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

శ్రీ కాశి రామేశ్వర స్వామి ఆలయ భూములలో అక్రమ తవ్వకాలు చేపట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని ఓర్వకల్లు మండలం శకునాల గ్రామ సచివాలయం వద్ద ఈనెల 19, 20 వ తేదీలలో చేపట్టే దీక్షలను ఫజయప్రదం చేయాలని గ్రామస్తులు బి.చంద్రబాబు నాయుడు, శివారెడ్డి, ధర్మారెడ్డి ,శివరాముడు, చాంద్ బాషా, మల్లమ్మ కోరారు. వారు మాట్లాడుతూ ఓర్వకల్లు మండలం శకునాల గ్రామంలోని సర్వేనెంబర్ 155 - 163 లో 18 ఎకరాల శ్రీ కాశీ రామేశ్వర స్వామి భూముల్లో అక్రమ తవ్వకాలు జరిపిన వారిపై, వారికి అనుకూలంగా వ్యవహరిస్తున్న దేవదాయ శాఖ అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కలెక్టర్, దేవాదాయశాఖ అధికారులను ఆదేశించినా పట్టించుకునే నాధుడే లేడని విమర్శించారు. ఈనెల 19, 20 వ తేదీలలో గ్రామ సచివాలయం ముందు దీక్ష కార్యక్రమం ఉంటుందని, గ్రామ ప్రజలందరూ రాజకీయాలకు అతీతంగా పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

అమరజీవి త్యాగం నేటి తరానికి ఆదర్శం

పొట్టిశ్రీరాములు ఘన నివాళి

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

ఆంధ్రరాష్ట్రం కోసం అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం నేటి తరానికి ఆదర్శం కావాలని, ఆయన ఆశయసాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పలువురు సూచించారు. గురువారం కలెక్టరేట్, మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం, జిల్లా కేంద్ర గ్రంథాలయంలో, టిడిపి కార్యాలయంలో పొట్టి శ్రీరాములు జయంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు.

పొట్టి శ్రీరాములు ఆశయసాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కర్నూలు కార్పొరేషన్ అడిషనల్ కమిషనర్ రామలింగేశ్వర్ అన్నారు. కార్పొరేషన్లోని కౌన్సిల్ హాలులో అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి అడిషనల్ కమిషనర్, డిప్యూటీకమిషనర్ ఎస్‌వి.రమాదేవిలు పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఇంచార్జి సిటి ప్లానర్ మోహనుకుమార్, మేనేజర్ చిన్నరాముడు, అసిస్టెంట్ సిటి ప్లానర్ రంగస్వామి ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

కర్నూలు కార్పొరేషన్ : కర్నూలు జిల్లా గ్రంథాలయ సంస్థ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో పొట్టి శ్రీరాములు 122వ జయంతి వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు మద్దూరు సుభాష్ చంద్రబోస్ , సంస్థకార్యదర్శి కె ప్రకాష్ , డిసిఎంఎస్ అధ్యక్షులు సిహెచ్.మద్దయ్య , వైసిపి బీసీ సెల్ స్టేట్ సెక్రెటరీ దేవపూజ ధనుంజయ ఆచారి, డిప్యూటీ లైబ్రేరియన్ వి.పెద్దక్క తదితర గ్రంథాలయ అధికారులు ప్రసంగించారు. ముందుగా అతిథులు పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసారు.

కలెక్టరేట్‌లో పొట్టి శ్రీరాములుకు నివాళి

కోడుమూరు : కోడుమూరు శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం మెయిన్ బజార్‌లో పొట్టి శ్రీరాములుకు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు లింగం లక్ష్మణస్వామి కళ్యాణ మండపం అధ్యక్షుడు సుధాకర్ మురళీ కృష్ణ, రమేష్, బాలకృష్ణ, నాగరాజు, లక్ష్మయ్య అనంత వికాస్ సురేష్ పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములు కు ఘనంగా నివాళి

కర్నూలు కలెక్టరేట్ : కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో పొట్టి శ్రీరాములుకు జయంతిని జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. డిఆర్‌డిఎ పిడి వెంకటసుబ్బయ్య, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఇడి ఎ.నాగేశ్వరరావు, పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమ శాఖ ఎఐ ఎస్. జాకీర్ హుసేన్ , కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభించిన టిజి.భరత్

కర్నూలు హాస్పిటల్ : తెలుగు ప్రజలను ఒకేతాటిపైకి తీసుకు వచ్చేందుకు అమరజీవి పొట్టి శ్రీరాములు ఎంతో కృషి చేశారని కర్నూలు నియోజకవర్గ టిడిపి ఇంచార్జి టిజి భరత్ అన్నారు. నగరంలోని పాత బస్టాండులో వాసవి ఏజెన్సీస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని టిజి.భరత్ ప్రారంభించారు. వాసవి ఏజెన్సీస్ అధినేత శేషఫణి, జగదీష్ గుప్త, రత్న ప్రసాద్, యుగంధర్, శ్రీధర్ పాల్గొన్నారు.

జిల్లా టిడిపి కార్యాలయంలో: పొట్టి శ్రీరాములు జయంతిని టిడిపి జిల్లా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కర్నూలు జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు నాయకత్వంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి విశాలులర్పించారు.

మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలంలో ......

నేడు మున్సిపల్ కార్మికుల కలెక్టరేట్ ముట్టడి

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

మున్సిపల్ కాంట్రాక్టు కార్మికుల సమస్యల పరిష్కారం కోసం శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సిఐటియు నగర అధ్యక్షులు ఆర్. నరసింహులు చెప్పారు. గురువారం కర్నూలు సి.క్యాంప్ సెంటర్‌లో మున్సిపల్ కార్మికుల జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సిఐటియు కర్నూలు నగర అధ్యక్షులు ఆర్.నరసింహులు పాల్గొన్నారు. సమావేశంలో హాజరైన కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ మున్సిపల్ కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్, పర్మనెంట్ కార్మికుల సమస్యల పరిష్కారానికి మార్చి 17న కర్నూలు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సిఐటియు ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముట్టడిస్తామన్నారు. ఈనెల 14 నుండి 21వ తేదీ వరకు జరుగుతున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో మున్సిపల్ కార్మికుల సమస్యలను చర్చించి వాటి పరిష్కారం కోసం ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. లేనిపక్షంలో రాష్ట్రమంతటా మున్సిపల్ కార్మికులు పనులను బహిష్కరించి కార్మికుల సత్తా ఏంటో తెలియజేస్తారని, మార్చి 17వ తేదీన జరిగే కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమంలో కార్మికులందరూ అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

సి బెళగల్‌లో విద్యార్థి అదృశ్యం

ప్రజాశక్తి -సి బెళగల్ : సి.బెళగల్ కు చెందిన షేక్ ముల్లా అక్బర్ కుమారుడు షేక్ ముజేహీద్ 9 వ తరగతి బుధవారం నుండి కనపడుట లేదు. గురువారం కుటుంబీకులు ఎస్ఐ పీరయ్యను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. స్కూల్ కు వేళకు వెళ్లాలని తల్లిదండ్రులు, వేళకు రావాలని ఉపాధ్యాయులు అన్నందుకే చెప్పపెట్టకుండా ఎటో వెళ్లాడని తెలిసింది. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తామని ఎస్ఐ తెలిపారు.

ప్రతి ఇంటికీ లబ్ధి చేకూర్చాలి

- డిఎల్‌డిఒ బాలకృష్ణారెడ్డి

ప్రజాశక్తి - హోళగుంద

ప్రతి ఇంటిలోని లబ్ధిదారులకు నవ రత్నాలు, సంక్షేమ పథకాల లబ్ధి చేకూర్చాలని డిఎల్‌డిఒ బాలకృష్ణారెడ్డి తెలిపారు. గురువారం ఎల్లార్తి గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పేదలకు అన్ని సేవలూ గ్రామంలోనే అందాలని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేశారని తెలిపారు. సచివాలయం సిబ్బంది ఎప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలని చెప్పారు. ఎంపిడిఒ దాస్ నాయక్ వాలంటీర్లకు మెమో అందజేశారు. వైసిపి యువ నేత ఎస్‌కె.గిరి పాల్గొన్నారు.

సచివాలయాన్ని తనిఖీ చేస్తున్న బాలకృష్ణారెడ్డి

రబీ పంటలు నమోదు జాబితా విడుదల

ప్రజాశక్తి - చిప్పగిరి

రబీ సీజన్‌లో వేసుకున్న పంటలను నమోదు చేసుకున్న జాబితాను రైతు భరోసా కేంద్రాల్లో ప్రదర్శనకు ఉంచామని, సంబంధిత రైతులు జాబితాను పరిశీలించుకోవచ్చని ఎఒ ఆనంద్ సూచించారు. గురువారం డేగలహాల్, గుమ్మనూరు, ఏరూరు గ్రామాల్లోని రైతు భరోసా కేంద్రాల్లో నమోదు చేసుకున్న జాబితాను విడుదల చేసి గోడకు అతికించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రబీ సీజన్‌లో పంటలు వేసుకున్న ప్రతి రైతూ నమోదు జాబితాలో పేర్లు ఉన్నాయా లేదా పరిశీలించుకోవచ్చని తెలిపారు. పొరపాట్లు ఉంటే 17, 18న రైతు భరోసా కేంద్రాలకు వెళ్లి సరి చేసుకోవడానికి అవకాశం ఉందన్నారు. సుబ్బరాయుడు, నాగరాజు నాయక్, మహిళా పోలీసు శాంతి, రైతులు పాల్గొన్నారు.

జాబితాను గోడకు అతికించి రైతులకు చూపిస్తున్న ఎఒ

రక్తదానంతో ఎలాంటి సమస్యలూ రావు

- 54 సార్లు రక్తదానం చేసిన జొనాథన్

ప్రజాశక్తి - ఆదోని

రక్తదానం చేయడం వల్ల ఎలాంటి అనారోగ్య సమస్యలూ రావని, ఇప్పటికీ తాను 54 సార్లు రక్తదానం చేశానని ఎన్ఎస్ఎస్ డివిజన్ అధికారి జొనాథన్ విక్లీఫ్ తెలిపారు. గురువారం ఆదోని ఏరియా ఆస్పత్రిలో బసాపురం గ్రామానికి చెందిన విఠల్, మహేశ్వరి దంపతులకు కాన్పు సమయంలో 'బి' నెగిటివ్ రక్తాన్ని దానం చేశారు. ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ డివిజన్ అధికారి జొనాథన్ విక్లీఫ్ మాట్లాడారు. డిగ్రీ పరీక్షల విధి నిర్వహణలో ఉండగా రక్తం కోసం తనను సంప్రదించగా ఆస్పత్రికి వెళ్లి రక్తదానం చేశామన్నారు. రక్తదానంపై ఇప్పటికీ కొందరికి అపోహలు ఉన్నాయని, అవి నిజం కాదని తెలిపారు. జొనాథన్ విక్లీఫ్‌ను పలువురు అభినందించారు.

రక్తదానం చేస్తున్న జొనాథన్

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బహుమతులు ప్రదానం

ప్రజాశక్తి - ఆదోని

ఎస్ఎఫ్ఐ, యుటిఎఫ్ సంయుక్తంగా నిర్వహించిన మోడల్ టెస్ట్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పట్టణంలోని జ్యోతిర్మయి కళాశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గురువారం బహుమతులు ప్రదానం చేశారు. ఎస్ఎఫ్ఐ అధ్యక్షులు భరత్ అధ్యక్షత వహించారు. దాతలు బాలాజీ, జ్యోతిర్మయి కళాశాల కరస్పాండెంట్ మురళీ బాబు, మున్సిపల్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున, యుటిఎఫ్ పట్టణ ప్రధాన కార్యదర్శి సునీల్ కుమార్, ఎస్సీ హాస్టల్ వార్డెన్ సిద్ధప్ప చేతుల మీదుగా బహుమతులు అందజేసినట్లు ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి శ్రీనివాసులు, యుటిఎఫ్ పట్టణ అధ్యక్షులు గిరిబాబు తెలిపారు. పబ్లిక్ పరీక్షపై అవగాహనకు ఈ మోడల్ టెస్ట్ ఎంతగానో దోహదపడుతుందన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మురళీబాబు

పడకేసిన అపరిశుభ్రత...

- రోగాల బారిన పడుతున్న ప్రజలు - నివారణ చర్యలు ఎక్కడ..?

ప్రజాశక్తి - హోళగుంద

మండలంలో ఎక్కడ చూసినా అపరిశుభ్రత పడకేసింది. 'దోమలు బాబోయ్... దోమలు' అంటూ మండల ప్రజలు దోమల బెడదతో గగ్గోలు పెడుతున్నారు. ఎక్కడ కూర్చున్నా, నిల్చున్నా దోమలు కాటేస్తున్నాయంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతనెల రోజులుగా ప్రతి గ్రామంలో, ప్రతి వీధిలో పుట్టగొడుగుల్లా దోమలు పుట్టుకొచ్చి ప్రజలను ఇబ్బంది పెడుతున్నాయి. ఉదయం, సాయంత్రం అనే తేడా లేకుండా బాత్‌రూంలో, టాయిలెట్లలో కూడా దోమలు అధిక సంఖ్యలో ఉండడం వల్ల ప్రజలు అసౌకర్యానికి గురవుతున్నారు. డెంగీ, మలేరియా తదితర రోగాల బారినపడి రోజూ సంపాదించిన కూలి డబ్బులు సైతం ప్రయివేట్ హాస్పిటల్‌లో ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. మండలంలో ఏ గ్రామంలో కూడా డ్రెయినేజీ వ్యవస్థ సరిగా లేదు. బహిరంగ ప్రదేశాల్లో, కుంటల్లో కలుషితమైన నీరు నిల్వ ఉండడం వల్ల దోమలు మరింత వృద్ధి చెంది ప్రజలను కాటేస్తున్నాయి. దోమల నివారణకు మేజర్ పంచాయతీ, ఆయా పంచాయతీ సిబ్బంది ఫాగింగ్ చేయాల్సి ఉంది. తూతూమంత్రంగా నివారణ చర్యలు చేపడుతుండడంతో దోమలు మరింత వృద్ధి చెందుతున్నాయి. మండలంలో ఏ గ్రామానికి వెళ్లినా రోడ్లపై మురుగునీరు నిల్వ ఉండడం, ప్రతి వీధిలో చెత్తాచెదారం ఉండడం వల్ల అపరిశుభ్రత నెలకొంది. అపరిశుభ్రత కారణంగా చిన్న, పెద్ద అనే తేడా లేకుండా రోగాల బారిన పడుతున్నారు. మేజర్ పంచాయతీలో పందులు ఎక్కడ పడితే అక్కడ సంచరిస్తున్నాయి. పందుల పెంపకందారులు ఊరు చివరలో, జనసంచారం లేని చోట పెంచుకోవాలి, లేదంటే పందులను ఊరి నుంచి శాశ్వతంగా బహిష్కరించాలని ప్రభుత్వ నిబంధనలు ఉన్నప్పటికీ ఇక్కడ అమలు కాకపోవడం బాధాకరమని మండల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. జిల్లా అధికారులు స్పందించి పందులు గ్రామాల్లో సంచారించకుండా తగు చర్యలు తీసుకొని, దోమల నివారణ చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.



శ్రీమఠంలో రాఘవేంద్రస్వామి స్వర్ణ పల్లకోత్సవం

ప్రజాశక్తి - మంత్రాలయం

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన శ్రీరాఘవేంద్రస్వామి మఠంలో రాఘవేంద్రస్వామి స్వర్ణ పల్లకోత్సవం ఘనంగా నిర్వహించారు. గురువారం వివిధ సేవలు చేయించిన భక్తుల సమక్షంలో రాఘవేంద్రుని బృందావన ప్రతిమకు శ్రీమఠం దివాన్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బృందావన ప్రతిమను స్వర్ణ పల్లకిలో ఉంచి వేద మంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ శ్రీమఠం ప్రాకారంలో స్వర్ణ పల్లకి సేవ చేయించిన భక్తులతో మోయించారు. సహాయక పిఆర్‌ఒ హొన్నాళ్లి వ్యాసరాజాచార్, భక్తులు పాల్గొన్నారు.

పల్లకోత్సవం నిర్వహిస్తున్న భక్తులు

స్వర్ణమయమైన రాఘవేంద్రుని మూల బృదావనం

శ్రీమఠంలో రాఘవేంద్రుని మూల బృందావనం స్వర్ణమయమై భక్తులకు దర్శనమిచ్చారు. రాఘవేంద్రస్వామి బృందావనాన్ని పూజారులు నిర్మాల్యం చేసి తులసి అర్చన, పంచామృతాభిషేకం వంటి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం బృందావనాన్ని స్వర్ణకవచాలతో, పట్టు వస్త్రాలతో, వివిధ పుష్ప హారాలతో అలంకరించారు. పీఠాధిపతులు శ్రీసుభుదేంద్రతీర్థులు రాఘవేంద్రుని ఆరాధ్య దైవమైన మూల రాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రాఘవేంద్రుని బృందావనాన్ని దర్శించుకున్నారు.

కాటికాపరుల సంక్షేమాన్ని విస్మరించడం తగదు

- 20న చలో విజయవాడను జయప్రదం చేయండి

- కెజిబిఎస్ నాయకులు

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

కాటికాపరుల సంక్షేమాన్ని విస్మరించడం తగదని కాటికాపరుల సంక్షేమ సంఘం పట్టణ ప్రధాన కార్యదర్శి సుమాల ఆంథోని, నందవరం మండల ప్రధాన కార్యదర్శి కనకవీడు రాజు విమర్శించారు. గురువారం వారు విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు లక్ష మంది కాటికాపరులు ఉన్నారని తెలిపారు. వారి సమస్యలను ఇప్పటివరకు ఏ ప్రభుత్వమూ పట్టించుకోలేదన్నారు. కేవలం మనుషులు చనిపోయినప్పుడు మాత్రమే కాటికాపరుల సమస్యలు గుర్తుకొస్తాయని తెలిపారు. శ్మశానాలు కబ్జాకు గురవుతున్నా అడ్డుకున్న కాటికాపరులను అవమానానికి గురి చేస్తుంటారని చెప్పారు. కాటికాపరులకు 4వ తరగతి ఉద్యోగం ఇవ్వాలని, వయస్సుతో సంబంధం లేకుండా పింఛను ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈనెల 20న చేపట్టే చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఆంథోని

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి జూటూరు హేమలత మారయ్య

మధుసూదన్ విజయంపై ఎంపిపి హర్షం

ప్రజాశక్తి - చిప్పగిరి

స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో డాక్టర్ మధుసూదన్ అధిక మెజార్టీతో విజయం సాధించడంతో ఎంపిపి జూటూరు హేమలత మారయ్య హర్షం వ్యక్తం చేశారు. గురువారం ఆమె మండల కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రతి ఒక్కరూ సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. గ్రామాల్లో ఏ చిన్న సమస్య వచ్చినా నాయకులు దగ్గరకు వెళ్లకుండా సొంత గ్రామంలోనే తనకు తెలిసిన వ్యక్తి వాలంటీరు ద్వారా సమస్యలను పరిష్కరించుకుంటున్నారని చెప్పారు. గత ప్రభుత్వంలో ఏ సమస్య వచ్చినా నాయకులు దగ్గరకు వెళ్లి ప్రదక్షిణలు చేసినా సమస్యలు పరిష్కారం అయ్యేవి కావని తెలిపారు. జగన్మోహన్‌రెడ్డి పరిపాలనలో దళారులు అనే సమస్య లేదన్నారు. వచ్చే 2024 ఎన్నికల్లోనూ జగన్మోహన్‌రెడ్డి విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. వైసిపి యువ నాయకులు జూటూరు మారయ్య పాల్గొన్నారు.

వైఎస్ఆర్ బీమా కింద రూ.10 వేల నగదు పంపిణీ

ప్రజాశక్తి - పెద్దకడబూరు

మండలంలోని మేకడోనా గ్రామంలో వైఎస్ఆర్ బీమా కింద రూ.10 వేల నగదు అందజేశారు. గ్రామానికి కురువ చిన్న అయ్యన్న క్యాన్సర్ బారినపడి మృతి చెందడంతో గురువారం వైఎస్ఆర్ బీమా కింద తక్షణ సహాయం రూ.10 వేలను సర్పంచి కృష్ణ గౌడ్, సచివాలయ కన్వీనర్లు నాగేంద్ర గౌడ్, జావీద్, వెల్ఫేర్ అసిస్టెంట్ సలీం, వాలంటీర్ వీరేష్ మృతుని భార్యకు అందజేశారు. వైఎస్ఆర్ బీమా కింద రూ.లక్ష నగదు రావడంతో రూ.10 వేల నగదు, మిగిలిన మొత్తాన్ని నామినీ అకౌంట్‌కు జమ అవుతుందని తెలిపారు.

ప్లాస్టిక్‌ను నిషేధిద్దాం...పర్యావరణాన్ని కాపాడదాం

- మున్సిపల్ కమిషనర్ రాఘునాథ్‌రెడ్డి

ప్రజాశక్తి - ఆదోని

పర్యావరణ పరిరక్షణను అందరూ బాధ్యతగా భావించి ప్లాస్టిక్ వస్తువుల వాడకాన్ని నిషేధించాలని మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి సూచించారు. గురువారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో జిఎబి గ్రీన్ అలియాన్స్ బయోటెక్ సంస్థ ఉత్పత్తి బయోడీగ్రేడబుల్, కంపోస్టు కవర్లను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్లాస్టిక్ మానవ జీవితంలో భాగమైనప్పటి నుంచి పర్యావరణ సమస్యలు ఎదుర్కొంటున్నామని తెలిపారు. ప్లాస్టిక్ కారణంగా మనుషులతోపాటు పశుపక్షాదుల జీవన విధానం ప్రశ్నార్థకంగా మారిందన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించుకొని భవిష్యత్తు తరానికి ప్లాస్టిక్ రహిత సమాజన్ని అందించాలంటే బయో కవర్లను వినియోగించాలని సూచించారు. హోటళ్లలో ప్లాస్టిక్ కవర్లలో వేడివేడి ఆహార పదార్థాలను వాడడం వల్ల 52 శాతం క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందని, ఇప్పటికే ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా ప్రజలు, వ్యాపారులు ప్లాస్టిక్‌ను స్వచ్ఛందంగా నిషేధించి ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. అసిస్టెంట్ కమిషనర్ అనుపమ, జిఎబి డీలర్ రాజీవ్ పాల్గొని మాట్లాడుతూ... జిఎబి అలియాన్స్ బయోటెక్ వారు ఐఎస్ఒ 71088 సర్టిఫైడ్ కంపెనీ సెంట్రల్ పొల్యూషన్ కార్పొరేషన్ బోర్డ్ అనుమతి పొందిందని తెలిపారు. ఈ కవర్లను మొక్కజొన్న, ఆలుగడ్డ, సాబుదానా స్టార్చ్‌లతో తయారు చేస్తారన్నారు. ఈ కవర్‌తో పర్యావరణానికి, మానవ ఆరోగ్యానికి, పశుపక్షాదులకు ఎలాంటి హానీ కలగదన్నారు. ఈ కవర్ 30 రోజుల నుంచి 180 రోజుల్లో భూమిలోపల కుళ్లి కంపోస్ట్ ఎరువుగా తయారవుతుందని తెలిపారు. బయో కంపోస్ట్ కవర్ కోసం 9948840585, 8328662088 నెంబర్లకు సంప్రదించాలని కోరారు.

కవర్లను ప్రదర్శిస్తున్న కమిషనర్

సినీనటుడు, ఎమ్మెల్యే బాలకృష్ణతో చర్చిస్తున్న బిటి.నాయుడు

బాలకృష్ణతో బిటి భేటీ

ప్రజాశక్తి - ఆదోని

ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ, శాసనమండలి బడ్జెట్ సమావేశాల్లో టిడిపి అనుసరించాల్సిన విధానంపై హిందూపురం ఎమ్మెల్యే, ప్రముఖ సినీ నటుడు నందమూరి బాలకృష్ణ గురువారం ఎమ్మెల్సీ, శాసనమండలి టిడిపి ఉప నాయకులు బిటి.నాయుడుతో ప్రత్యేకంగా చర్చించారు. గురువారం అసెంబ్లీ లాబీల్లో బిటి.నాయుడు బాలకృష్ణతో ముచ్చటించారు. మాజీ ముఖ్యమంత్రి, టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు తనను శాసనమండలి ఉప నాయకునిగా ఎన్నుకున్నారని తెలిపారు. ఈ విషయం బాలకృష్ణకు తెలియజేయడంతో బిటి.నాయుడును అభినందించారు. శాసనమండలిలో ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని, ప్రజల వాణిని ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి వినిపించాలని బాలకృష్ణ సూచించినట్లు తెలిసింది. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా శాసనమండలిలో బడ్జెట్‌పై జరిగే చర్చల్లో పాల్గొని చర్చించాలని, ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించాలని బాలకృష్ణ సూచించినట్లు బిటి వివరించారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు తనపై ఎంతో నమ్మకంతో అప్పగించిన ఈ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తానని బిటి తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, తన వాణిని శాసనమండలిలో వినిపిస్తానని బాలకృష్ణకు వివరించినట్లు చెప్పారు.

పొట్టిశ్రీరాములు త్యాగాలు చిరస్మరణీయం

- ఆదోని మున్సిపల్ కమిషనర్ రఘునాథ్‌రెడ్డి

పొట్టిశ్రీరాములుకు నివాళులర్పిస్తున్న కమిషనర్

నివాళులర్పిస్తున్న టిడిపి నాయకులు

చిప్పగిరి తహశీల్దార్ కార్యాలయంలో...

ప్రజాశక్తి - ఆదోని

ప్రత్యేక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాధన కోసం ప్రాణం త్యాగం చేసిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని ఆదోని మున్సిపల్ కమిషనర్ రఘునాథ్‌రెడ్డి తెలిపారు. గురువారం పొట్టిశ్రీరాములు జయంతి సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. చెన్నైలో ఉన్న తెలుగు వారందరి కోసం భాషా ప్రయుక్త రాష్ట్రాల్లో భాగంగా ఆంధ్రప్రదేశ్ ఏర్పాటు కోసం ఆమరణ నిరాహార దీక్ష చేశారన్నారు. ఆయన త్యాగం చిరస్మరణీయమని చెప్పారు. మహనీయుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని తెలిపారు. అసిస్టెంట్ కమిషనర్ అనుపమ, మున్సిపల్ ఇంజినీర్ నాగభూషణం రెడ్డి, మేనేజర్ విజయభాస్కర్ రెడ్డి, అసిస్టెంట్ ఇంజినీర్ ప్రభాకర్ ఉన్నారు. అలాగే పట్టణంలోని సిటీ ప్రెస్ కాంపౌండ్‌లో ఉన్న టిడిపి కార్యాలయంలో పొట్టిశ్రీరాములు చిత్రపటానికి పూల వేసి నివాళులర్పించారు. టిడిపి సీనియర్ నాయకులు సోమశేఖర్ రెడ్డి, షేక్షావలీ, మురళీ, వడ్డెమాన్ గోపాల్, మాజీ కౌన్సిలర్ మల్లికార్జున, ఎమ్‌డి.హుస్సేన్, ఇస్వి షేక్షావలీ, రాముడు, హనవాలు ఫక్కీరప్ప, బోయ మల్లేష్ ఉన్నారు. అలాగే జనసేన ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జనసేన నాయకులు రాజశేఖర్, వీరేంద్ర, మండల నాయకులు ఎం.తాహేర్ వలీ, ఎవి.వెంకటేష్ మాట్లాడారు. జనసైనికులు మహేష్, ప్రకాష్, నెల్లిబండ రాజశేఖర్, చంద్రశేఖర్, రాజు, తిమ్మప్ప, మహేంద్ర, రామకృష్ణ, శ్యామ్ పాల్గొన్నారు. **చిప్పగిరి** తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో పొట్టిశ్రీరాములు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. తెలుగు వారి కోసం ఆయన చేసిన సేవలను కొనియాడారు. డిప్యూటీ తహశీల్దార్ గుండాల నాయక్, సీనియర్ అసిస్టెంట్ మధుస్వామి, జూనియర్ అసిస్టెంట్ నాగరాజు పాల్గొన్నారు.

హాలహర్వి : హాలహర్వి తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ మల్లికార్జున ఆధ్వర్యంలో పొట్టిశ్రీరాములు జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పొట్టిశ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం పొట్టిశ్రీరాములు చేసిన కృషిని కొనియాడారు. మద్రాస్ రాష్ట్రంలో తెలుగు వారికి జరుగుతున్న అన్యాయానికి వ్యతిరేకంగా, ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం 54 రోజులు నిరాహార దీక్ష చేసి 1952 డిసెంబర్ 15న మృతి చెందారని తెలిపారు. డిటి.బ్రహ్మయ్య, మల్లేష్ గౌడ్, విఆర్‌ఒలు పాల్గొన్నారు.

ఆలూరు : అమరజీవి పొట్టిశ్రీరాములు జయంతి వేడుకలను ఆలూరు ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలు, కళాశాలలు, కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు. ఆలూరు గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి వెంకటేశ్వర్లు, కమిటీ ఛైర్మన్ రామ్మూర్తి పొట్టిశ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విశ్రాంత ప్రధానోపాధ్యాయులు వీరాస్వామి మాట్లాడారు. పొట్టిశ్రీరాములు చిన్నతనం నుంచే సమాజాభివృద్ధి కోసం కృషి చేశారని తెలిపారు. తెలుగువారి ఆత్మగౌరవం కోసం, ఆంధ్ర రాష్ట్రం కోసం రిలే నిరాహార దీక్ష చేసి ప్రాణాలర్పించిన మహనీయుడని కొనియాడారు. ఉపాధ్యాయులు రవిప్రకాష్, ఫూజీ, ఇంగ్లీషు మీడియం స్కూల్ టీచర్ సుధీర్ కుమార్ పాల్గొన్నారు.

హాలహర్విలో నివాళులర్పిస్తున్న తహశీల్దార్ మల్లికార్జున

ఆలూరు గ్రంథాలయంలో...

ముగిసిన మారెమ్మ దేవర ఉత్సవాలు

- రూ.3 లక్షలు పెరిగిన హుండీ ఆదాయం

ప్రజాశక్తి - దేవనకొండ

మండలంలో అత్యంత ప్రసిద్ధి చెందిన గెద్దరాళ్ల మారెమ్మ దేవర ఉత్సవాలు గురువారంతో ముగిశాయి. మూడు రోజులపాటు దేవదాయ శాఖ కార్యనిర్వహణాధికారి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉత్సవాలు సాగాయి. మారెమ్మ దేవర ఉత్సవాల సందర్భంగా భక్తులు హుండీలో సమర్పించుకున్న ముడుపులను ఆలయ, బ్యాంకు సిబ్బంది లెక్కించారు. రూ.14,06,667 ఆదాయం వచ్చింది. గత దేవర ఉత్సవాల కంటే ఈఏడాది రూ.3,13,727 ఆదాయం పెరిగిందని ఆలయ సిబ్బంది తెలిపారు.

హుండీ ఆదాయం లెక్కిస్తున్న సిబ్బంది

బడ్జెట్ కేటాయింపులో వికలాంగులకు అన్యాయం

- జెఎస్‌పి అండ్ విహెచ్‌పిఎస్ తాలూకా ఆర్గనైజింగ్ కార్యదర్శి నాగరాజు

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

రాష్ట్ర బడ్జెట్ కేటాయింపులో వికలాంగులకు, వికలాంగుల సంక్షేమ శాఖ, కార్పొరేషన్లకు అన్యాయం జరిగిందని జెఎస్‌పి అండ్ విహెచ్‌పిఎస్ తాలూకా ఆర్గనైజింగ్ కార్యదర్శి బీసీ.నాగరాజు విమర్శించారు. గురువారం పట్టణంలోని ఎపిఎన్‌జిఒస్ కార్యాలయ ప్రాంగణంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. బడ్జెట్ కేటాయింపులో వికలాంగులపై నిర్లక్ష్యం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో రూ.లక్షల కోట్లతో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో వికలాంగుల సంక్షేమానికి, మౌలిక సదుపాయాలు, వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకోలేదని మండిపడ్డారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో వికలాంగులకు, ఎన్నికల సమయంలో వికలాంగుల సంక్షేమ శాఖ, కార్పొరేషన్‌కు రూ.5 వేల కోట్లు కేటాయిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. వికలాంగుల ఓటు బ్యాంకుతో గద్దెనెక్కిన తర్వాత వికలాంగులను విస్మరించడం సరికాదన్నారు. ఇచ్చిన హామీ మేరకు వికలాంగుల సంక్షేమ శాఖ, వికలాంగుల కార్పొరేషన్‌కు బడ్జెట్ కేటాయించాలని కోరారు. లేకపోతే రానున్న రోజుల్లో వికలాంగుల నుంచి తీవ్ర వ్యతిరేకత చవిచూడాల్సి వస్తుందని హెచ్చరించారు. విహెచ్‌పిఎస్ నాయకులు వి.నరసింహులు, ఈ.రాజశేఖర్ గౌడ్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న విహెచ్‌పిఎస్ నాయకులు నాగరాజు

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR::KURNOOL
(Application for reference of a Dispute to Arbitration)
DISPUTE NO. 280 /2021

Between:
M/s.Chalapathi Chit Fund (P) Ltd., Kurnool
Rep. by its Manager/Foreman. ...Disputant
V/S
Mr.A.Venkatanna and Others. ...Opponents

Opponents 1 To 5 Notices

Opponent No.1. Mr.Allugundu Venkatanna S/o.A.Venkateswarlu, Hindu, aged 46 Years, W/as School Asst, Z.P.H.School, Chinna Poddilla (V), Peapully (M), Kurnool (D).
Opponent No.2. Boya Venkateswarlu S/o.B.Sunkanna, Hindu, aged 47 Years, W/as Junior Asst, 0/o.Executive Engineer, R.W.S. Sub - Division, Adoni (T), Kurnool (D).
Opponent No.3. Mr.Mooga Madana Sudhakar S/o.M.Chinna Maddilety, Hindu, aged 41 Years, W/as School Asst, Z.P.H.School, Chinna Poddilla (V), Peapully (M), Kurnool (D).
Opponent No.4. Mr.Perumalla Venkateswarlu S/o.P.Krishnudu, Hindu, aged 44 Years, W/as School Asst, Z.P.H.School, P.R.Palli (V), Peapully (M), Kurnool (D).
Opponent No.5. Mr.Bokuri Prasad S/o.B.Ranganna, Hindu, aged 44 Years, W/as School Asst, Z.P.H.School, C.Belagal (M), Kurnool (D).

డిస్ప్యూట్ బాకీ మొత్తము రూ.4,46,800-00 రాబట్టు కొనుటకు గాను మీపైన దాఖలు చేసిన డిస్ప్యూట్‌లో 1 నుండి 5 ఆపోనెంట్స్ అయిన మీరు 29-3-2023వ తేది రోజున ఉదయం 11-00 గంటలకు మీరు కాని మీ తరపున న్యాయవాది కాని హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకో వలెను. లేని యెడల సదరు డిస్ప్యూట్ దావా కేసు మీ పరోక్షమున విచారించి తీర్మానించుబడునని యిందు మూలముగా తెలియజేయడమైనది.

(By Order Of The Deputy Registrar Of Chits)
Hearing Date: 29-03-2023
BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATION KURNOOL.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR::KURNOOL
(Application for reference of a Dispute to Arbitration)
DISPUTE NO. 283 /2021

Between:
M/s.Chalapathi Chit Fund (P) Ltd., Kurnool
Rep. by its Manager/Foreman. ...Disputant
V/S
Mr.K.Chandra Sekhar and Others. ...Opponents

Opponents 1 To 6 Notices

Opponent No.1. Mr.Kasturi Chandra Sekhar S/o.K.Subbarayudu, Hindu, aged 54 Years, H.No.87/516-1, Prem Nagar, Near Vijaya Durga Degree College, Kurnool.
Opponent No.2. Mr.Yera Bandla Rambhupal Reddy S/o.Y.Sanjeeva Reddy, Hindu, aged 54 Years, H.No.87/1337/B, Engineers Colony, Nandyal Check Post, B - Camp, Kurnool.
Opponent No.3. Mr.Shaik Moin Basha S/o.S.Hazi Peeran, Muslim, aged 58 Years, H.No.87/1001/7A, Rajeswari Nagar, B - Camp, Kurnool.
Opponent No.4. Mrs.Shaik Alia W/o.Shaik Moin Basha, Muslim, aged 53 Years, H.No.87/1001/7A, Rajeswari Nagar, B - Camp, Kurnool.
Opponent No.5. Mr.Padma Shali Kodi Sarvesh Babu S/o.P.S.Venkateswarlu, Hindu, aged 48 Years, W/as Binder - Cum - Ruler, A.P.Govt. Press Department, Kurnool.
Opponent No.6. Mrs.Kasturi Annapurna W/o.K.Chandra Sekhar, Hindu, aged 50 Yeas H.No.87/516-1, Prem Nagar, Near Vijaya Durga Degree College, Kurnool.

డిస్ప్యూట్ బాకీ మొత్తము రూ.70,275-00 రాబట్టు కొనుటకు గాను మీపైన దాఖలు చేసిన డిస్ప్యూట్‌లో 1 నుండి 6 ఆపోనెంట్స్ అయిన మీరు 29-3-2023వ తేది రోజున ఉదయం 11-00 గంటలకు మీరు కాని మీ తరపున న్యాయవాది కాని హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకో వలెను. లేని యెడల సదరు డిస్ప్యూట్ దావా కేసు మీ పరోక్షమున విచారించి తీర్మానించుబడునని యిందు మూలముగా తెలియజేయడమైనది.

(By Order Of The Deputy Registrar Of Chits)
Hearing Date: 29-03-2023
BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATION KURNOOL.

ధర్నా నిర్వహిస్తున్న ఏఐటియుసి నాయకులు, కార్మికులు

శానిటేషన్ కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని ధర్నా

ప్రజాశక్తి - నంద్యాల అర్బన్

నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో తొలగించిన పారిశుధ్య కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ ఏఐటియుసి ఆధ్వర్యంలో గురువారం ఆసుపత్రి ఎదుట కార్మికులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐటియుసి పట్టణ కార్యదర్శి శ్రీనివాసులు మాట్లాడుతూ ఫిబ్రవరి 15న శానిటేషన్ వర్కర్లను ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా తొలగించడం హేయమైన చర్య అన్నారు. తక్షణమే వీరిని విధులకు తీసుకోవాలని, లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనకు సిద్ధమవుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో శానిటేషన్ వర్కర్లు సుశీలమ్మ, వెంకట రమణమ్మ, నాగేంద్రమ్మ, సావిత్రి, గోవిందపల్లి రాణి తదితరులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్ మెంబర్ల నియామకం

మండ్ల రఘురామిరెడ్డి

ప్రకాష్ రెడ్డి

ప్రజాశక్తి - బనగానపల్లె

బనగానపల్లె జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో లోక్ అదాలత్ సభ్యులుగా సీనియర్ అడ్వకేట్ వి.ప్రకాష్ రెడ్డి, మండల రఘురామిరెడ్డి, సామాజిక సేవ కోటాలో బనగానపల్లె ప్రముఖులు డి వెంకటసుబ్బయ్యలను ఎపి రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ నియమించింది. ఈ మేరకు ఆ విభాగం నుండి బనగానపల్లె జూనియర్స్ జడ్జి కోర్టునకు ఉత్తర్వులు అందాయి. మండల న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్‌గా స్థానిక జూనియర్ సివిల్ జడ్జి ఉంటారు. ఇరువురిని న్యాయవాద సభ్యులుగా, మరొకరు సోషల్ వర్కర్‌గా దమ్మాల వెంకట సుబ్బయ్యను నియమించారు. ఉన్నత న్యాయస్థానాలు నిర్వహించే మెగా లోకదాలత్, సాధారణ లోక్ అదాలతో నిర్వహణలో వీరు కమిటీ సభ్యులుగా ఉంటారు.

డి.వెంకటసుబ్బయ్య

రక్తదానం చేసి ప్రాణదాతలుకండి

ప్రజాశక్తి - బనగానపల్లె

రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని సిఐ సుబ్బరాయుడు, ప్రముఖ న్యాయవాది అబ్దుల్ ఖైర్ పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో ఫ్రెండ్స్ బ్లడ్ గ్రూప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని సిఐ సుబ్బరాయుడు, ప్రముఖ న్యాయవాది అబ్దుల్ ఖైర్ ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ వివిధ ప్రమాదాల్లో తీవ్రంగా గాయపడి అవసరమైన వారికి గ్రూపు సంబంధించిన రక్తం లభించక ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. అలాంటి వారిని ఆదుకునేందుకు రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని కోరారు. ఫ్రెండ్స్ బ్లడ్ గ్రూప్ సభ్యులు చేస్తున్న కార్యక్రమాలు ఎంత అమోఘమన్నారు. ఇటువంటి కార్యక్రమాలకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. రక్తదానం చేసిన వారికి వారు ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఫ్రెండ్స్ బ్లడ్ గ్రూప్ ప్రతినిధి షాషావలి, మౌలా మాబాషా, ముజీబ్, సాయిరాం, రఫీ, చరణ్, దాదాపీర్, ఇద్రుస్ బాషా, రామక్రిష్ణ, మస్తాన్ వలి, సందీప్, మహమ్మద్, అత్తార్ ఆరిఫ్, జావీద్, శివ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్లను పంపిణీ చేస్తున్న సీఐ సుబ్బరాయుడు

నవధాన్యాల సాగుతో భూమి సారవంతం

ప్రజాశక్తి - పాణ్యం

నవ ధాన్యాల సాగుతో భూమి సారవంతం అవుతుందని మండల ప్రకతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ విజయభాస్కర్ తెలిపారు. గురువారం మండలంలోని గోరుకల్లు గ్రామంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఆధ్వర్యంలో నవధాన్యాల సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి 365 రోజులు పచ్చగా ఉండేలా చూడాలన్నారు. ఈ సంవత్సరం 2023 ఖరీఫ్ సీజన్‌లో ముందుగా 30 రకాల విత్తనాలు బీజామృతంతో విత్తనశుద్ధి చేసి, జల్లెడ పట్టిన బంకమన్ను, ఘనజీవామృతం, బూడిదను ఉపయోగించి విత్తన గుళికలు తయారు చేసి విత్తుకోవాలన్నారు. విత్తన గుళికలు తయారు చేయడం వల్ల విత్తనాలను చీమలు, పక్షులు, తినకుండా, తెగుళ్ళు సోకాకుండ రక్షణగా ఉంటాయన్నారు. వర్షాలు సకాలంలో పడకపోయినా, వర్షం ఎపుడు పడితే అప్పుడు మొలకెత్తేలాగా సురక్షతంగా ఉంటాయని చెప్పారు. కావున రైతులందరూ విత్తన గుళికలు తయారు చేసుకొని పిఎండిఎస్ (నవధాన్యాలు) వేయాలన్నారు. నవధాన్యాలు నాటిన 45 రోజులు సాగు చేసి కలియదున్నడం వలన వేరు వ్యవస్థ ద్వారా అన్ని రకాలుగా పోషకాలు భూమికి అందుతాయని, భూసారం పెరుగుతుందని, సూక్ష్మ జీవుల అభివృద్ధి చెందుతుందని తెలిపారు. కార్యక్రమంలో రైతులు విజయభాస్కర్, యూనిట్ ఇంచార్జ్‌లు నాగరాజు, కలిముల్లా షా ఖాద్రి, సిసింద్రీ, మహేష్ బాబు పాల్గొన్నారు.

ఆవోపా ఆధ్వర్యంలో విజయదుర్గకు సన్మానం

ప్రజాశక్తి - కోవెలకుంట్ల

ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామ వీరుడు, ధీరుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చరిత్రను తన గేయం ద్వారా ప్రపంచానికి తెలియజేసిన కోవెలకుంట్లకు చెందిన సాధారణ గృహిణి తాటిచెర్ల విజయదుర్గను అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా స్థానిక వాసవి కళ్యాణ మండపంలో ఆవోపా అధ్యక్షులు కాల్వ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పెండేకంటి సుబ్రహ్మణ్యం, మండల అధ్యక్షులు పట్నం మురళీకష్ణ, మహిళా మండలి అధ్యక్షులు లింగాల వందన, మండి మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షుడు ఇస్కాల లక్ష్మీప్రసాద్, కర్నాటి అభిలాష్, కోవెలకుంట్ల కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ అధ్యక్షుడు సముద్రాల శ్రీనివాసరావు, ఆర్యవైశ్య యువజన సంఘం సభ్యులు, ఆవోపా సభ్యులు పాల్గొన్నారు.

ఉపాధి పనులను ఎంపిడిఓ తనిఖీ

ప్రజాశక్తి - పాణ్యం

మండలంలోని కౌలూరు గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులను మండల అభివృద్ధి అధికారి దస్తగిరి గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులలో అక్రమాలు, అలసత్వం లేకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు. పని దినాలు కల్పనలో మండలం వెనుకబడి ఉందని, కూలీల సంఖ్య పెంచాలని సిబ్బందికి సూచించారు. అనంతరం కౌలూరు సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి ఉద్యోగుల హాజరు, పని తీరు పరిశీలించారు. ఆయుస్మాన్ భారత్ సర్వే పూర్తి చేయాలని ఆదేశించారు.

సచివాలయం ఉద్యోగులకు సూచనలిస్తున్న ఎంపిడిఓ

చౌడేశ్వరి దేవస్థానంలో హుండీని కానుకలను లెక్కిస్తున్న దృశ్యం

హుండీ కానుకలు లెక్కింపు

ప్రజాశక్తి - బనగానపల్లె

మండలంలోని నందవరం చౌడేశ్వరి దేవస్థానం హుండీలో భక్తులకు చెల్లించుకున్న కానుకలను గురువారం దేవదాయ శాఖ పర్యవేక్షణ అధికారి పి హరిచంద్ర రెడ్డి, కార్యనిర్వహణాధికారి రామానుజన్‌ల ఆధ్వర్యంలో లెక్కించారు. నాలుగు నెలల కాలానికి గాను రూ. 35 లక్షల 38 వేల 695 ఆదాయం వచ్చినట్లు ఈవో తెలిపారు. కార్యక్రమంలో కోవెలకుంట్లకు చెందిన శ్రీ సత్యనారాయణ సేవా సమితి వారు స్వచ్ఛందంగా పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు : ఎంపిడిఓ

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల

ప్రభుత్వ పథకాలు అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ అందేలా చూడాలని ఎంపిడిఓ సుబ్బరాజు పేర్కొన్నారు. గురువారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఆయా గ్రామాల సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్లతో ప్రభుత్వ పథకాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ వైఎస్ఆర్ ఫించను కానుక పంపిణీ, కళ్యాణమస్తు, షాదీ తోఫా, ఏపీ ప్రజాసేవ పోర్టల్, ఫిర్యాదులు తదితర అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌బికెను ఎడిఎ తనిఖీ

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల

కొలిమిగుండ్లలోని రైతు భరోసా కేంద్రాన్ని వ్యవసాయ శాఖ సబ్ డివిజన్ ఏడిఏ కృష్ణమోహన్ రెడ్డి గురువారం తనిఖీ చేశారు. రైతు భరోసా కేంద్రంలోని ఎరువులు, ఇతర మందుల నిల్వలపై ఆరా తీశారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో ఫర్టిలైజర్ హబ్ రాజేంద్ర, ఏవో పవన్ కుమార్, విఏఏలు సుబ్రహ్మణ్యం, సందీప్, వనిత తదితరులు పాల్గొన్నారు.

రైతు భరోసా కేంద్రం తనిఖీ స్తున్న ఎడిఎ

జాతీయ యూనివర్సిటీ వెయిట్ లిఫ్టింగ్‌లో అబ్దుల్లాకు స్థానం

ప్రజాశక్తి- కర్నూలు స్పోర్ట్స్

ఇండియా యూనివర్సిటీ ఛాంపియన్‌షిప్‌లో 61 కేజీ విభాగంలో కర్నూలు లోని రాయలసీమ యూనివర్సిటీకి చెందిన షేక్ అబ్దుల్లా 5వ స్థానంలో నిలిచి ఖేలో ఇండియా యూనివర్సిటీకి అర్హత సాధించాడు. ఖేలో ఇండియా యూనివర్సిటీలో వెయిట్ లిఫ్టింగ్ ఈవెంట్‌కు అర్హత సాధించడం రాయలసీమ యూనివర్శిటీ చరిత్రలో ఇదే తొలి సారి. విసి ప్రొఫెసర్ ఎ.ఆనందరావు రెక్టార్ ప్రొఫెసర్ కృష్ణా రెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ సుందరానంద్, అబ్దుల్లా , కోచ్ యూసుఫ్‌లకు అభినందనలు తెలిపారు.

18 న రాష్ట్ర సెపక్ తక్ర పోటీలు

ప్రజాశక్తి-కర్నూలు స్పోర్ట్స్

ఈ నెల 18,19 తేదీలో నందికొట్కూరులోని నవనంది స్కూల్ పాఠశాల ప్రాంగణంలో 33వ రాష్ట్రస్థాయి సీనియర్స్ స్త్రీ పురుషుల సెపక్‌తక్రా పోటీలకు సంబంధించిన పోస్టర్ గురువారం నందికొట్కూరు మున్సిపల్ చైర్మన్ సుధాకర్ రెడ్డి చైర్మన్ చాంబర్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి పోటీలను నందికొట్కూరులో నిర్వహించడం హర్షించదగ్గ విషయమని, అందుకు సహకరిస్తున్న నవనంది పాఠశాల వ్యవస్థాపకులు శ్రీధర్ అభినందించారు. ఇలాంటి పోటీలు నిర్వహినకు తమ సహకారం ఉంటుందన్నారు. తమ ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి కృషి చేస్తామని గుర్తించారు. నిర్వహణ కమిటీ అధ్యక్షులు శ్రీధర్ మాట్లాడుతూ ఈ రాష్ట్ర స్థాయి పోటీలకు 13 జిల్లాలకు చెందిన సుమారు 250 మంది క్రీడాకారులు అధికారులు ఈ పోటీలలో పాల్గొంటున్నారని వారికి భోజన వసతి సౌకర్యాలను నవనంది స్కూల్ ప్రాంగణములను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ పోటీలను లీగ్‌కన్నా పద్ధతిన జరుపుతున్నామని, ఈ రెండు రోజులపాటు జరిగే పోటీలలో అత్యధిక ప్రతిపాదన కనపరిచిన క్రీడాకారులను రాష్ట్ర జట్టుకు ఎంపిక చేస్తామన్నారు. వారు వచ్చేనెల ఒకటి నుండి 5వ తేదీ వరకు మహారాష్ట్రలోని నాగపూర్‌లో జరిగే జాతీయ స్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. నందికొట్కూరు మున్సిపల్ కమిషనర్ కిషోర్ అదేవిధంగా సిఐ విజయ్ భాస్కర్ చేతుల మీదుగా పోస్టరును ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర సెపక్‌తక్రా సంఘం కార్యదర్శి శ్రీనివాసులు , విశ్రాంత ఫిజికల్ డైరెక్టర్ శంకర్ రెడ్డి , నందికొట్కూరు మున్సిపల్ మున్సిపాలిటీ కార్పొరేటర్లు పాల్గొన్నారు.

సెపక్ తక్ర పోటీల పోస్టర్‌ను విడుదల చేస్తున్న నిర్వహకులు

మాట్లాడుతున్న జీవాగ్రో టెరిటరి మేనేజర్ హరికృష్ణ

పిచికారి మందులపై అవగాహన

ప్రజాశక్తి- పత్తికొండ

పత్తికొండ మండలం నలకదొడ్డి గ్రామంలో జీవాగ్రో కంపెనీ ఆధ్వర్యంలో రైతులకు పిచికారి మందుల పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జీవాగ్రో టెర్రిటరీ మేనేజర్ జాజా హరికృష్ణ మాట్లాడారు. పిచికారి మందుల వాడకం, వాటి యొక్క ప్రాముఖ్యత గురించి తగు జాగ్రత్తలు రైతులకు తెలిపారు. పంటలు వేసే ముందు రైతులు వ్యవసాయ అధికారి సూచనలు సలహాలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్స్ టి.కృష్ణ , పి.నాగరాజు కంపెనీడీలర్ గంగరావు రైతులు పాల్గొన్నారు.

ఏప్రిల్ 15 నాటికి ఇళ్ల నిర్మాణాలను పూర్తి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఇళ్ల నిర్మా ణాలను ఏప్రిల్ 15 నాటికి పూర్తి చేసేలా చర్యలు తీసు కోవాలని అన్ని జిల్లా కలెక్టర్లను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్ రెడ్డి సూచించారు. గురువారం సచివాలయం నుండి ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వ హించారు. రీసర్వే అంశంపై భూ పరిపాలన ప్రధాన కార్య దర్శి సాయి ప్రసాద్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్ రెడ్డికి వివరిస్తూ ఎల్‌పిఎం ఆధారిత రికార్డ్స్‌ను వెబ్ ల్యాండ్ 2.0 ఒక వారం రోజుల లోగా అప్లోడ్ చేసేలా చర్యలు అన్ని జిల్లాల కలెక్టర్లు చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా పెండింగ్‌లో ఉన్న గ్రామాలలో సరిహద్దు రాళ్లను ఏర్పాటు చేసేలా యాక్షన్ ప్లాన్‌ను సిద్ధం చేయాలన్నారు. డ్రోన్ ఫ్లైని పెంచి మార్కింగ్స్ త్వరితగతిన చేపట్టాలన్నారు. ఫేజ్-2 గ్రామా లలో కూడా రీసర్వే చేసేందుకు త్వరిత గతిన ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. గ్రౌండ్ ట్రుథింగ్, సెక్షన్ 13 నోటీసులను సరైన సమయంలో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవా లన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వరరావు మాట్లాడుతూ హౌసింగ్ సంబం ధించి చివరి దశలో ఉన్న నిర్మాణాల మీద ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఉపాధి హామీ కూలీలకు సంబంధించి ఆధార్ సీడింగ్ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.

సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్ సుందర్‌రెడ్డి, కర్నూలు మున్సిపల్ కమిషనర్ భార్గవ్ తేజ, ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్, పత్తి కొండ ఆర్‌డిఒ మోహన్ దాస్, కర్నూలు ఆర్‌డిఒ హరి ప్రసాద్, జిల్లా పరిషత్ సిఇఒ నాసర రెడ్డి, సిపో అప్పల కొండ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులలో ఉపాధ్యాయులు

ప్రాక్టికల్స్ ద్వారా సబ్జెక్టులో పట్టు సాధించ వచ్చు

ప్రజాశక్తి - కర్నూలు జిల్లాపరిషత్

కంప్యూటర్ విద్యకు సంబంధించి తరగతి లో విన్న అంశాన్ని ప్రయోగాత్మకంగా నేర్చుకోవడం ద్వారా సబ్జెక్టులో మరింత పట్టు సాధించవ్చని ఒకేషనల్ ప్రాక్టికల్ ఐటి విభాగం ఎక్స్‌టర్నల్ ప్రాక్టికల్ ఎగ్జామినర్ పిహెచ్ విికెఎస్ హెచ్. రామకష్ణ అన్నారు. గురువారం ఉలిందకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు ఒకేషనల్ ప్రాక్టికల్స్ నిర్వహించారు. ఇందులో హెచ్‌ఎం ఎం.శారదమ్మ, ఒకేషనల్ ట్రైనర్ ఆర్.మోజస్ పాల్గొన్నారు.

సి బెళగల్ మండలంలో 'అవీ -ఇవీ'

ప్రజాశక్తి-సి బెళగల్ : సి బెళగల్ లైబ్రరీలో పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి లైబ్రేరియన్ వెంకట రమణ పూలమాలతో నివాళులు అర్పించారు. ఆయన నిరాహార దీక్ష పోరాటంతోనే రాష్ట్ర అవతరణ ఏర్పడిందని ఇందులో పాల్గొన్న విద్యార్థులతో అన్నారు. కంభదహాల్ గ్రామంలో హౌసింగ్ ఎఇ సుమంత్ కుమార్ వర్క్ ఇన్‌స్పెక్టర్ రంగన్న సమక్షంలో జగనన్న కాలనీని పరిశీలించి నిర్మాణాలను త్వరగా పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులతో అన్నారు. చింతమాను పల్లెలో ఎఒ మల్లేష్ కుమార్, రైతు రాజారెడ్డి పొలంలో సిబ్బంది ప్రవీణ్ సమక్షంలో మిరప పంట కోత ప్రయోగం చేశారు. ఇందులో ఎకరాకు 22 నుండి 23 క్వింటాలు వస్తుందన్నారు.

భగత్ సింగ్ వర్ధంతిని జయప్రదం చేయండి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

భగత్ సింగ్, రాజుగురు, సుఖదేవ్ ల 92వ వర్ధంతి సభలను జయప్రదం చేయాలని పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.మహేంద్రబాబు, పివైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ కోరారు. స్థానిక కర్నూలు పట్టణంలో గోకారి భవన్ నందు 92 వ వర్ధంతి సభల గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి మహనీయుల జీవితాలను తప్పనిసరిగా విద్యార్థులు యువత తెలుసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రకాష్, బషీర్, ముస్తఫా, అన్వార్, షాహిద్ తదితరులు పాల్గొన్నారు.

ఇరిగేషన్ కిందికి

- పంటల సాగులో తగ్గుదల
- జనాలకు ధరాఘాతం
- ఆలిండియాతో పోటీ పడుతున్న నిరుద్యోగిత
- ఆర్థిక సర్వే వెల్లడి

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి- అమరావతి

రాష్ట్రంలో సాగునీటి పారుదల విస్తీర్ణం తగ్గింది. కాల్వల కింద సాగు తగ్గింది. ప్రజలు ధరాభారం ఎదుర్కొంటున్నారు. పంటల సాగు తగ్గింది. ఈ కఠోర వాస్తవాలు ప్రభుత్వం 2022-23 సంవత్సరానికి రూపొందించిన సామాజిక, ఆర్థిక సర్వేలో నిక్షిప్తమయ్యాయి. రాష్ట్రంలో స్థూల ఇరిగేషన్ మునుపటి ఏడాది కంటే తగ్గిపోయింది. 2021-22లో 39.85 లక్షల హెక్టార్లు కాగా ఇప్పుడు 38.44 లక్షల హెక్టార్లు. కాల్వలు, బావులు, చెరువులు, ఇతర సదుపాయాల ద్వారా జరిగే సాగును ఇరిగేషన్ కింద పరిగణిస్తారు. తగ్గిన విస్తీర్ణం కాల్వల కిందనే తగ్గింది. నికర సాగు స్వల్పంగా పెరిగింది. 29.36 లక్షల హెక్టార్ల నుంచి 29.52 లక్షల హెక్టార్లకు పెరిగింది. చెరువులు, బావుల కింద సాగు స్వల్పంగా పెరిగింది. ఈ కాలంలో పంటల సాగు తగ్గగా ఉత్పత్తి పెరిగింది. గతంలో ఖరీఫ్, రబీ కలుపుకొని 41.34 లక్షల హెక్టార్లలో పంటలు సాగు చేయగా ప్రస్తుత ఏడాదిలో సాగు 39.59 లక్షల హెక్టార్లకు తగ్గింది. కాగా ఆహార ధాన్యాల దిగుబడి 154.85 లక్షల టన్నుల నుంచి 169.30 లక్షల టన్నులకు పెరుగుతుందని అంచనా వేశారు.

ధరల మంట

ప్రజలకు ధరల మంట పెరిగింది. బియ్యం, పప్పు, ఉప్పు, అన్ని నిత్యావసరాల ధరలూ పెరిగాయని ఆర్థిక సర్వే వెల్లడించింది. వినియోగదారుల ధరల సూచి ఒక్క సంవత్సరంలో 6.30 శాతం నుంచి 7.39 శాతానికి పెరిగింది. హోల్‌సేల్ ప్రైస్ ఇండెక్స్ 151.3 నుంచి 159.6 శాతానికి పెరిగింది. నిరుద్యోగిత 4.1 శాతం వృద్ధిని నమోదు చేసింది. ఆలిండియా సగటు 4.2 శాతానికి దగ్గరగా ఉంది.

కౌలు రైతులకు పరపతి స్వల్పం

కౌలు రైతులకు ఈ కాలంలో 5,38,613 సిసిఆర్‌సిలు జారీ చేయగా కేవలం 80,505 మందికే బ్యాంకుల్లో రుణాలిచ్చారు. రైతు భరోసా సాయాన్ని భూమి లేని ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ కౌలు రైతులందరికీ వర్తింపజేస్తామనగా, ఆర్‌ఒఎఫ్ఆర్, ఎండోమెంట్స్ భూములు చేసుకునే వారితో కలుపుకొని 1.97 లక్షల మందికే సహాయం అందించారు.

ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోండి: ఎపిఒ

ప్రజాశక్తి-తుగ్గలి

మండలంలో జరుగుతున్న జాతీయ ఉపాధి హామీ పనులను ప్రతి ఒక్క కూలి సద్వినియోగం చేసుకోవాలని మండల ఎపిఒ రామకృష్ణ యాదవ్ అన్నారు. గురువారం మండలం పరిధిలోని రాతన గ్రామంలో జరుగుచున్న ఉపాధి హామీ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి పనులు కల్పిస్తామన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకంలో ఎలాంటి అవినీతి అక్రమాలు జరగడం లేదన్నారు. కూలీలు ఫేస్ యాప్ ద్వారా మస్టర్లు వేస్తున్నామన్నారు. ఇంకా పనులకు పోనీ కూలీలు తక్షణమే పనులు చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఈసీ ప్రదీప్ కుమార్, టిఏ, ఎఫ్ ఏ పాల్గొన్నారు.

జర్నలిస్టులకు ఇంటి పట్టాలు మంజూరు చేయాలి

క్రిష్ణగిరి తహసిల్దార్ కు జర్నలిస్టుల వినతి

ప్రజాశక్తి-క్రిష్ణగిరి : క్రిష్ణగిరి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులందరికీ ప్రభుత్వం ఇంటి పట్టాలు మంజూరు చేయాలని జర్నలిస్టులు వి.నారాయణ, ఎమ్.చంద్రశేఖర్, ఎం.ఈశ్వర్, ఎం.కృష్ణ, జి.వీరేష్, ఎన్.వాసీన్ మియా,ఎం.మధు కోరారు. గురువారం క్రిష్ణగిరి మండల తహశీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ పురుషోత్తంకు ఇంటి పట్టాలు మంజూరు చేయాలని జర్నలిస్టులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం కూడా జర్నలిస్టులకు ఇంటి పట్టాల మంజూరు చేయాలని అనుమతులు ఇచ్చిందని తెలిపారు. అందువలన జర్నలిస్టులందరికీ ఇంటి పట్టాలు మంజూరు చేసే కార్యక్రమం త్వరలోనే చేస్తామని, జర్నలిస్టులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు కె.మద్దిలేటి, ఎం.బాలకృష్ణ, కె.వీరేష్,బి.మధుసూదనాయుడు, రసూల్,కె.మధు, జై.చైతన్యకుమార్, జి.శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ ఎ.మధుసూదన్‌కు డిక్లరేషన్ ఫామ్‌ను అందజేస్తున్న రిటర్నింగ్ అధికారి రామ సుందర్‌రెడ్డి

అరకొరగా కేటాయింపులు

- సాగు నీటి ప్రాజెక్టులకు నామమాత్రంగా నిధులు
- వైద్యం, పర్యాటకానికి శూన్యం - జిల్లా వాసులను నిరాశ పరిచిన రాష్ట్ర బడ్జెట్

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

ఈ ఏడాది రాష్ట్ర బడ్జెట్ కూడా జిల్లా వాసులను నిరాశపరచింది. సాగునీటి ప్రాజెక్టులకు నామమాత్రం కేటాయింపులతో సరిపెట్టారు. పర్యాటక, వైద్య రంగాలకు కేటాయింపులు శూన్యం. ఎన్నికల నేపథ్యంలో విద్యా రంగానికి అంకెల్లో కేటాయింపులు చూపారు...

రాష్ట్ర బడ్జెట్‌ను ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి గురువారం శాసనసభలో ప్రవేశపెట్టారు. ఈ బడ్జెట్‌లో ఉమ్మడి కర్నూలు జిల్లాకు అరకొరగా నిధులను కేటాయించారు. సాగునీటి ప్రాజెక్టులకు నామమాత్రంగా నిధులను కేటాయించారు. తుంగభద్ర ఎల్‌ఎల్‌సికి రూ.80.93 కోట్లు, సిద్ధాపురం ఎత్తిపోతల పథకానికి రూ.8 కోట్లు, కెసి కెనాల్ కాలువల నిర్వహణ, మరమ్మతు పనుల కోసం 225.22 కోట్లు, ఎస్‌ఆర్‌బిసి పనుల కోసం రూ.42.75 కోట్లు, గురురాఘవేంద్ర ఎత్తిపోతల పథకానికి రూ.24.64 కోట్లను కేటాయించారు. 68 చెరువులను నింపే పథకానికి రూ.56.50 కోట్లు కేటాయించారు. మొత్తంగా కర్నూలు జిల్లా సాగునీటి ప్రాజెక్టులకు రూ.594.56 కోట్లు కేటాయించినట్లు బడ్జెట్‌లో పేర్కొన్నారు. విద్యా రంగానికి కూడా నామమాత్రంగా అంకెల్కో కేటాయింపులను చూపారు. క్లస్టర్ యూనివర్సిటీ భవనాల నిర్మాణానికి రూ.32.83 కోట్లు, రాయలసీమ యూనివర్సిటీకి రూ.7.93 కోట్లు, అబ్దుల్ హక్ ఉర్దూ యూనివర్సిటీకి రూ.5 కోట్లను కేటాయించారు. వైద్యం, పర్యాటక రంగానికి ప్రసిద్ధి చెందిన కర్నూలు జిల్లాకు ఆ రంగాల్లో ఎలాంటి కేటాయింపులూ చేయలేదు. ఇలా నామమాత్రపు కేటాయింపులతో జిల్లా వాసులను ఈ ఏడాది రాష్ట్ర బడ్జెట్ నిరాశపరచింది.

గతి లేని గుండ్రేవుల

కర్నూలు, కడప జిల్లాలకు మేలు కలిగిలే రూపొందించిన గుండ్రేవుల ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించి ఈ బడ్జెట్‌లో ఎలాంటి నిధులనూ కేటాయించలేదు. చర్యలేవీ ఇప్పటి వరకూ మొదలు కాలేదు. కర్నూలు జిల్లా సుంకేసుల దగ్గర తుంగభద్ర నదిపై 1.20 టిఎంసిల సామర్థ్యంతో 1865లో అప్పటి పాలకులు సుంకేసుల జలాశయాన్ని నిర్మించారు. ఈ బ్యారేజీకి అనుసంధానంగా కర్నూలు–కడప (కెసి) కాలువ నిర్మించారు. జల రవాణా కోసం నిర్మించిన కాలువను స్వాతంత్ర్యం అనంతరం సాగునీటి కాలువగా మార్చారు. కర్నూలు జిల్లాలోని సి.బెళగల్, నందవరం, తెలంగాణలోని రాజోలి ప్రాంతాల్లో ఈ ప్రాజెక్టును నిర్మించేందుకు అధికారులు ప్రణాళికలు రూపొందించారు. గుండ్రేవుల జలాశయం నిర్మాణం జరిగితే 20 టిఎంసిలు నిల్వ చేయనున్నారు. వరద లేని సమయంలోనూ ఈ నీటిని వాడుకోవచ్చు.

2023-24 సంవత్సరమునకు బడ్జెటు అంచనాలు
BUDGET ESTIMATES
2023-24

ఉత్తిపోతలుగానే వేదవతి ఎత్తిపోతలు

కరవుకు నిలయమైన ఆలూరు ప్రాంతంలో పొలాలు పచ్చబడాలన్న ఉద్దేశంతో వేదవతి నది పరిధిలో నిర్మించిన ఎత్తిపోతలు ఉత్తిపోతలుగా మారాయి. వేదవతి నది పరిధిలో అమృతాపురం, జె.హొసళ్లి , సిద్ధాపురం వద్ద మూడు ఎత్తిపోతల పథకాలు నిర్మించారు. 2008 లో మంత్రి మారెప్ప హయాంలో వీటిని చేపట్టారు. నిర్వహణలో లోపాలు అధికారులు, పాలకులు పట్టించుకోకపోవడంతో పథకాలు ఏడాదికే నిరుపయోగంగా మారాయి. పథకం ప్రారంభంలో వేసిన గొట్టాలు దెబ్బతిన్నాయి. ఒక్కో ఎత్తిపోతల కింద 500 నుంచి 600 ఎకరాల ఆయకట్టు ఉంది.

వలస నివారణ చర్యలు శూన్యం

ఏళ్లు గడుస్తున్నా జిల్లాలోని పశ్చిమ ప్రాంతంలో వలస వెతలు తప్పడం లేదు. ఉన్న ఊర్లో ఉపాధి లేకపోవడంతో పొట్ట చేతపట్టుకుని ఇతర పట్టణాలకు, నగరాలకు తరలిపోతున్నారు. కోసిగి, ఎమ్మిగనూరు, మంత్రాలయం, ఆదోని, హోళగుంద, ఆలూరు, కోడుమూరు మండలాల నుంచి ఈ ఏడాది కూడా వలసలు ప్రారంభమయ్యాయి. తెలంగాణ, బెంగళూరు, గుంటూరు, ముంబైలకు తరలివెళ్లారు. ఈ ఏడాది జిల్లా వ్యాప్తంగా 40వేల మందికి పైగా వలస వెళ్లారు. వలస నివారణకు చర్యలు చేపట్టే అంశాన్ని ఈ బడ్జెట్‌లో ప్రస్తావించలేదు.

అంకెలు ఘనం.. అభివృద్ధి శూన్యం..

- సిపిఎం జిల్లా కార్యదర్శి టి.రమేష్ కుమార్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అంకెలు ఘనంగా ఉన్నా అభివృద్ధి మాత్రం శూన్యమని సిపిఎం జిల్లా కార్యదర్శి టి.రమేష్ కుమార్ విమర్శించారు. గురువారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ రూ. 2 లక్షల 79 వేల 279 కోట్ల భారీ బడ్జెట్‌ను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని, అయితే ఇందులో రెవెన్యూ లోటు, ద్రవ్యలోటు దాదాపుగా 77 వేల కోట్లు ఉన్నట్లు చూపించిందన్నారు. ఈ లోటు పుడ్చడానికి ప్రజల పైన భారాలు వేయడం, అప్పులు చేయటం జరుగుతాయి తప్ప అభివృద్ధికి మాత్రం కాదన్నారు. ఈ బడ్జెట్లో నిరుద్యోగులకు మొండిచేయి చూపారని తెలిపారు. పక్కా గృహాలకు నిధులు పెంచుతారని ఆశించిన పేద ప్రజలకు నిరాశే మిగిలిందన్నారు. సాగునీటి రంగానికి పేరుకు రూ.11 వేల కోట్లు కేటాయించినా గతంలో కూడా రూ.11 వేల కోట్లు కేటాయించినా ఐదు వేల కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారని చెప్పారు. ఇప్పుడు కూడా పేరు గొప్ప ఊరు దిబ్బలాగా కేటాయింపులు ఉన్నాయని విమర్శించారు. గాలేరు నగరికి సరైన నిధులు కేటాయించకపోవడం వల్ల ఇంకా పొడిగిస్తూ 2026కు పూర్తి చేస్తామని చెప్పడం దారుణమన్నారు. కేవలం నవరత్నాలకు నిధులు కేటాయించడం తప్ప మౌలిక వసతులు కల్పించక, పరిశ్రమలు ఏర్పాటు చేయక, ఉద్యోగాలు కల్పించకుండా మోసపూరిత బడ్జెట్ ప్రవేశపెట్టారని విమర్శించారు.

ప్రజలకు ఉపయోగం లేని బడ్జెట్

- ఎపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ చింతల మోహన్ రావు

ప్రజాశక్తి - నంద్యాల

బడ్జెట్ రాష్ట్ర ప్రజలకు ఏ మాత్రం ఉపయోగకరంగా లేదని, కేవలం సిఎం జగన్మోహన్ రెడ్డిని మెప్పించేలా ఉందని ఎపిసిసి రాష్ట్ర కార్యదర్శి చింతల మోహన్ రావు పేర్కొన్నారు. గురువారం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్‌పై ఆయన మాట్లాడారు. పచ్చి అబద్ధాలతో ఈ బడ్జెట్‌ను రూపొందించి సిఎం ఆర్థిక శాఖ మంత్రితో చదివించినట్లుగా స్పష్టంగా అర్థమవుతుందన్నారు. కడప స్టీల్ ప్లాంట్ విషయం ప్రస్తావించినప్పుడు సభలోని సభ్యుల నుంచి ఎటువంటి రెస్పాన్స్ రాకపోవడంతో మంత్రి సభ్యులను రిక్వెస్ట్ చేసి సిఎంకు చప్పట్లు కొట్టి ధన్యవాదాలు తెలియజేయమని చెప్పటం దీనికి నిదర్శనమన్నారు. ఏ ఒక్క సభ్యులకు కూడా ఈ బడ్జెట్ మీద నమ్మకం లేదనేది తేటతెల్లమవుతుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రహదారులు అధ్వానమైన పరిస్థితిలో ఉన్నాయని చెప్పారు. ఎపికి రాజధాని ఎక్కడ అంటే చెప్పలేని పరిస్థితి నెలకొందన్నారు. మొత్తం మీద అంకెల గారడితో రాష్ట్ర బడ్జెట్‌ను రూపొందించారని విమర్శించారు.

మోసపూరిత బడ్జెట్

- టిడిపి ఎమ్మెల్యేలను సస్పెండ్ చేయడం సరికాదు : ధర్మవరం సుబ్బారెడ్డి

ప్రజాశక్తి-డోన్

అసెంబ్లీలో ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి గురువారం ప్రవేశపెట్టిన బడ్జెట్ మోసపూరితమైనదని టిడిపి డోన్ నియోజకవర్గ అభ్యర్థి ధర్మవరం సుబ్బారెడ్డి ఆరోపించారు. జీతాలు ఇవ్వలేకపోవడం, బిల్లులు చెల్లించలేకపోడం, అభివృద్ధి చేయలేక పోయిన ప్రభుత్వానికి బడ్జెట్ ప్రవేశపెట్టే అర్హత లేదంటూ టిడిపి ఎమ్మెల్యేలు చేసిన నిరసనకు సమాధానం చెప్పలేక స్పీకర్ సస్పెండ్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. జగన్‌రెడ్డి పాలన నిర్వాకం వల్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని దివాళా తీయించారని అన్నారు. ఈ బడ్జెటు వాస్తవాని దూరంగా ఉందని, రాష్ట్రంలో రైతాంగం, యువత, మహిళలు ఎవరు సంతోషంగా లేరని అన్నారు. ఆర్థిక మంత్రి బుగ్గన బడ్జెట్ ప్రవేశ పెట్టేది ఒకటి, అమలు పరిచేది మరొకటని ఆర్థికమంత్రి చరిత్ర హీనుడిగా మిగిలిపోతారని అన్నారు. బుగ్గనకు ఇవే చివరి ఎన్నికలు అని అన్నారు. గత సంవత్సరంలో ఇరిగేషన్‌కు రూ.12వేల కోట్లని చెప్పి రూ.4వేలకోట్లు ఖర్చు చేశారని, రహదారుల గురించి రూ.9వేల కోట్లని చెప్పి ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదని అన్నారు. 54 కార్పోరేషన్లు పెట్టామని, అన్ని కార్పోరేషన్లకు డబ్బులు కేటాయించని అంకెలు చదవడమే తప్ప ఒక్క రుపాయి ఖర్చు చేయలేదని అన్నారు. ఈ బడ్జెట్టు మోసపూరిత బడ్జెట్టు అని, అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన బడ్జెట్టే ఈ ప్రభుత్వానికి, జగన్ రెడ్డికి ఉరితాడు అవుతుందని అన్నారు.

విజేత మధుసూదన్

- స్థానిక సంస్థల ఎమ్మెల్సీ స్థానం వైసిపి కైవసం

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

ఉమ్మడి కర్నూలు జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ స్థానాన్ని వైసిపి దక్కించుకుంది. ఈ స్థానానికి ఈ నెల 13న ఎన్నిక నిర్వహించగా గురువారం కర్నూలు సిల్వర్ జూబ్లీ కళాశాలలో ఓట్ల లెక్కింపు చేపట్టారు. కర్నూలు జిల్లాలోని కర్నూలు, ఆదోని, పత్తికొండ, నంద్యాల జిల్లాలోని నంద్యాల, ఆత్మకూరు, డోన్ ఆర్‌డిఒ కార్యాలయాల్లో పోలింగ్ నిర్వహించగా రెండు టేబుళ్లుగా వాటిని లెక్కింపు చేపట్టారు. తొలుత రిటర్నింగ్ అధికారి, జెసి రామసుందర్ రెడ్డి సమక్షంలో స్ట్రాంగ్ రూమును తెరచి బ్యాలెట్ బాక్సులను లెక్కింపు కేంద్రానికి తీసుకొచ్చారు. ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రక్రియను ప్రారంభించారు. లెక్కింపు ప్రక్రియను కలెక్టర్ పి.కోటేశ్వరరావు, ఎన్నికల అబ్జర్వర్ ఎంఎం.నాయక్, కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఎ.భార్గవ్ తేజ, రిటర్నింగ్ అధికారి రామసుందర్ రెడ్డి పర్యవేక్షించారు. మొత్తం 1136 ఓట్లు పోలుకాగా వాటిలో 53 ఓట్లను చెల్లనివిగా ప్రకటించారు. వైసిపి అభ్యర్థి డాక్టర్ ఎ.మధుసూదన్‌కు 988 ఓట్లు పోలయ్యాయి. స్వతంత్ర అభ్యర్థి మోహన్ రెడ్డికి 85 ఓట్లు, మరో స్వతంత్ర అభ్యర్థి భూమా వేణుగోపాల్ రెడ్డికి 10 ఓట్లు పోలయ్యాయి. దీంతో మధుసూదన్ గెలుపొందినట్లు రిటర్నింగ్ అధికారి ప్రకటించారు. ఆదోని ఎమ్మెల్యే, కర్నూలు మేయర్ బివై.రామయ్య సమక్షంలో మధు సూదన్ డిక్లరేషన్‌ను అందుకున్నారు. అనంతరం మధుసూదన్ మీడియాతో మాట్లాడుతూ తనకు ఓటు వేసి గెలిపించిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. వైసిపి ప్రజాప్రతినిధుల సంఖ్య కన్నా తమకు ఎక్కువ ఓట్లు వచ్చాయని, టిడిపి ప్రజాప్రతినిధులు కూడా ఓట్లు వేసి గెలిపించారని తెలిపారు. ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి, మేయర్ బివై.రామయ్య మాట్లాడుతూ టిడిపి నేరుగా అభ్యర్థిని పోటీలో నిలపకుండా స్వతంత్ర అభ్యర్థికి మద్దతిచ్చిందని అన్నారు. జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలే గెలిపించాయని తెలిపారు.

ప్రలోభాలతో గెలిచారు : మోహన్ రెడ్డి

స్వతంత్ర అభ్యర్థి మోహన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ ప్రలోభాలతోనే వైసిపి అభ్యర్థి గెలిపించారని అన్నారు. దీనిపై న్యాయపరంగా పోరాటం చేస్తామన్నారు. ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులకు 95 ఓట్లు రావడం తమకు గర్వంగా ఉందన్నారు. తమకు మద్దతు తెలిపిన సర్పంచుల సంఘానికి ధన్యవాదాలు తెలిపారు.

ధీరోదాత్తుడు పొట్టి శ్రీరాములు

- కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ప్రాణాలు అర్పించిన ధీరోదాత్తుడు పొట్టి శ్రీరాములు అని జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్ పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్‌లోని వైయస్సార్ సెంటనరీ హాలులో అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు జయంతి కార్యక్రమాన్ని రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లా కలెక్టర్ పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు విశేష కృషి చేసిన మహోన్నత వ్యక్తి పొట్టి శ్రీరాములు అన్నారు. తెలుగు భాష మాట్లాడే వారందరికీ ప్రత్యేక రాష్ట్రం కావాలని అకుంఠిత దీక్షతో నిరాహార దీక్ష చేశారన్నారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి పుల్లయ్య, డిఇఒ అనురాధ, పర్యాటక శాఖ అధికారి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. **రుద్రవరం :** రుద్రవరం ఆదర్శ పాఠశాలలో ఇంఛార్జి ప్రిన్సిపాల్ సురేష్ కుమార్ పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. **సిరివెళ్ల :** మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ షేక్ మొహిద్దిన్ పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఆర్ఐ సుచరిత, విఆర్వోలు పాల్గొన్నారు. **మహానంది :** స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ జనార్ధన్ శెట్టి, డిప్యూటీ తహశీల్దార్ నారాయణరెడ్డి, స్పెషల్ డిటి కామేశ్వర రెడ్డి తదితరులు పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సూపరింటెండెంట్ రామకృష్ణ, ఆర్ఐ శ్రీకాంత్, వీఆర్వో శివ ప్రసాద్ పాల్గొన్నారు. **గోస్పాడు :** గోస్పాడులోని గ్రంథాలయంలో గ్రంథాలయం అధికారి వజ్రాల భవాని పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లులర్పించారు. ప్రధానోపాధ్యాయులు కళా సుభాషిని తదితరులు పాల్గొన్నారు. (మిగతా 6వ పేజీలో...)

పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న జిల్లా కలెక్టర్

మద్యం కేసులో పట్టుబడిన వాహనాలు వేలం

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాల సబ్ డివిజన్‌కు సంబంధించి మద్యం కేసులలో పట్టుబడిన 30 వాహనాలకు సంబందిత అదికారుల అనుమతితో నంద్యాల అడిషనల్ ఎస్పీ ఆర్ రమణ పర్యవేక్షంలో నంద్యాల టౌన్ డీస్పీ మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం వేలం నిర్వహించారు. ఈ వేలంపాటలో బైకులు, ఆటోలు, కార్లు వేలం వెయ్యగా జిఎస్‌టితో కలిపి రూ.6 లక్షల 16 వేల 250 ఆదాయం వచ్చినట్లు చెప్పారు. కార్యక్రమంలో 3 టౌన్ నరసింహులు, తాలూకా రూరల్ సిఐ రవీంద్ర, ఎస్ఐలు నాగార్జున రెడ్డి, సుధాకర్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

పనులను ప్రారంభిస్తున్న సచివాలయం కన్వీనర్ బివి జగదీష్

సిసి రోడ్డు పనులు ప్రారంభం

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల

మండలంలోని గొర్విమానిపల్లి గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణ పనులను సర్పంచి రామాంజనేయులు, సచివాలయం కన్వీనర్ బివి జగదీష్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సచివాలయం కన్వీనర్ మాట్లాడుతూ గొర్విమానిపల్లి గ్రామంలో బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి ప్రోత్సాహం, సహకారంతో, అల్ట్రాటెక్ సిమెంటు పరిశ్రమ సహకారంతో సిసి రోడ్లు రూ.16 లక్షలతో, డ్రైనేజీ, తాగునీటి పైప్‌లైన్ రూ. 15 లక్షలతో, హిందూ, ముస్లిం, హరిజనవాడ స్మశాన వాటికల అభివృద్ధి కోసం రూ.4 లక్షలతో పనులు చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సుంకప్ప, గిరి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నేడు సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి - ఉయ్యాలవాడ

ఉయ్యాలవాడలోని ఎంపిడిఒ కార్యాలయంలో నేడు శుక్రవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ ఉమా మహేశ్వరరావు తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఎంపీపీ బుడ్డా భాగ్యమ్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని సూచించారు.

రైతు గ్రూపునకు ట్రాక్టర్ పంపిణీ

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల

మండలంలోని గొర్విమానిపల్లి గ్రామంలోని రైతు గ్రూపునకు మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ గురువారం ట్రాక్టర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రం పరిధిలోనే రైతు గ్రూపునకు స్వరాజ్ ట్రాక్టర్ 40 శాతం సబ్సిడీతో అందజేసినట్లు చెప్పారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిటిసి పులి ప్రకాష్ రెడ్డి, సచివాలయ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

రైతు గ్రూపునకు ట్రాక్టర్ పంపిణీ చేస్తున్న వ్యవసాయ అధికారి పవన్ కుమార్

20న చలో విజయవాడ

- జయప్రదం చేయండి : సిఐటియు, అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్

ప్రజాశక్తి - నంద్యాల

రాష్ట్ర ముఖ్యమంత్రి అంగన్వాడీ వర్కర్స్‌కు ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలు కోసం ఈ నెల 20న జరుగు చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిఐటియు, అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు కోరారు. గురువారం స్థానిక నరసింహయ్య భవన్లో జిల్లా కమిటీ సమావేశం వెంకటలక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వి.యేసురత్నం ఏ.నాగరాజు, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి నిర్మలమ్మ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ వర్కర్స్‌కు అనేక వాగ్దానాలు ఇచ్చి అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలు పూర్తి అవుతున్నా ఏ ఒక్కటీ నెరవేర్చలేదన్నారు. అంగన్వాడీలకు గ్రాడ్యూటీ అమలు చేయాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం లేదన్నారు. వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ అమలుకు బిల్లులు సక్రమంగా చెల్లించడం లేదని తెలిపారు. అంగన్వాడీలు అప్పు చేసి సెంటర్లు నడపాల్సిన పరిస్థితి వచ్చిందని చెప్పారు. గత ఐదు సంవత్సరాలుగా టిఏలు చెల్లించడం లేదని తెలిపారు. రకరకాల యాప్‌లను తీసుకొచ్చి పని భారాన్ని పెంచారన్నారు. అంగన్వాడీలకు ఇచ్చిన సెల్‌ఫోన్లు పనిచేయడం లేదన్నారు. అంగన్వాడీలకు తెలంగాణ కన్నా అదనంగా వేతనాలు ఇస్తామని చెప్పిన ముఖ్యమంత్రి నేటికీ చెల్లించడంలేదన్నారు. సెంటర్లను బలోపేతం చేయడానికి నిధులను పెంచి, అంగన్వాడీలకు ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఫుడ్ కమిషనర్ విజిట్ల పేరుతో అంగన్వాడీలను అవమానపరుస్తూ వేధింపులకు గురి చేస్తున్నారని, అంగన్వాడీలు మానసిక ఒత్తిడికి గురై అనారోగ్యం పాలవు తున్నారన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఏ ఒక్కటీ అమలు కావడం లేదన్నారు. అంగన్వాడీలకు ఫేస్ యాప్ రద్దు చేయాలన్నారు. పర్యవేక్షణ పేరుతో వేధింపులు ఆపాలన్నారు. వైయస్సార్ సంపూర్ణ పోషణ మెను చార్జీలు పెంచాలని, గ్యాస్ ప్రభుత్వమే సరఫరా చేయాలని వారు కోరారు. 2017 నుండి పెండింగ్లో ఉన్న టీఏలను వెంటనే చెల్లించాలని, లబ్ధిదారులకు నాణ్యమైన ఆహారం అందించాలన్నారు. వేతనంతో కూడిన మెడికల్ లీవులు ఇవ్వాలని, సర్వీస్‌లో ఉండి చనిపోయిన కుటుంబాలకు ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, హామీలు అమలు చేయాలని తదితర డిమాండ్స్ సాధనకు ఈ నెల 20న జరిగే చలో విజయవాడ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అందరు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. అనంతరం చలో విజయవాడ పోస్టర్లను విడుదల చేశారు. సమావేశంలో సునీతమ్మ, నిర్మలమ్మ, లలితమ్మ, వసంతమ్మ, సావిత్రి, వెంకటమ్మ, సునీత, మరియమ్మ, రమణమ్మ, శ్యామల, రేణుక, అమితాబి, అరుణ, భూలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్లు విడుదల చేస్తున్న నాయకులు

21న ఆశా వర్కర్ల సమస్యలపై ధర్నా

- సిఐటియు, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

రాష్ట్ర వ్యాప్తంగా ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 21న డిఎంహెచ్ఒ కార్యాలయం ముందు ధర్నా చేపడుతున్నట్లు సిఐటియు జిల్లా కార్యదర్శి లక్ష్మణ్, ఆశా వర్కర్ యూనియన్ జిల్లా కార్యదర్శి రమణకుమారి, పట్టణ అధ్యక్షురాలు శివమ్మ, నాయకురాళ్లు శిరోమణి, మద్దమ్మలు తెలిపారు. గురువారం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని వారు డిఎంహెచ్ఒ డా.వెంకట రమణకు సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆశా కార్యకర్తలు ప్రభుత్వానికి, ప్రజలకు నిత్యం సేవలు అందిస్తున్నారని చెప్పారు.

ఆశాలకు ఇస్తున్న అతి తక్కువ వేతనాలతో పెరిగిన ధరలకు అనుగుణంగా కుటుంబాలను పోషించుకోవడం కష్టంగా ఉందన్నారు. ప్రభుత్వం చెల్లించే రూ.10 వేలలో నెలకు రూ.3 వేలు విధి నిర్వహణ సమయంలో ఖర్చు చేయాల్సి వస్తుందన్నారు. టీఏ, డిఏ చెల్లించడం లేదన్నారు. ఆశాలకు పని భారం ఎక్కువైందని, అనారోగ్యాలకు గురవుతున్నారని చెప్పారు. చనిపోయిన ఆశాలకు ఎక్స్‌గ్రేషియా చెల్లించడం లేదన్నారు.

ఆశాలకు సంబంధం లేని పనులు చేయిస్తున్నారని, దీని వలన తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆశాలు గర్భవతులుగా ఉన్నవారికి ప్రసవ సమయంలో విధి నిర్వహణ చేయాల్సి వస్తుందని, ప్రసూతి సెలవులు ప్రభుత్వం ఆశాలకు వర్తింప చేయడం లేదన్నారు. ప్రభుత్వం నాసిరకం సెల్ ఫోన్లు సరఫరా చేయడంతో పని చేసినా లెక్కింపులోకి రావడం లేదన్నారు. ఇప్పటికైనా ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. స్పందించిన డిఎంహెచ్ఒ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

పది పరీక్షలు సమర్థవంతంగా నిర్వహించాలి : కలెక్టర్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

పదో తరగతి పబ్లిక్ పరీక్షలు సమర్థవంతంగా నిర్వహించాలని, చీఫ్ సూపర్డెంట్లు, ఇన్విజిలేటర్లు కీలక పాత్ర పోషించి అత్యంత కఠినంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్ ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని వైయస్సార్ సెంటనరీ హాలులో 10వ తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణపై చీఫ్ సూపర్డెంట్లు, కస్టోడియన్ అధికారులు, డిపార్ట్మెంట్ అధికారులు, ఎంఇఒలకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఏప్రిల్ 3 నుండి ప్రారంభమయ్యే పదవ తరగతి పరీక్షల్లో పేపర్ లీకేజీ, మాల్ ప్రాక్టీస్, మాస్ కాపీయింగ్ చోటు చేసుకుంటే సంబంధిత అధికారులపై తీవ్ర కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఒక చిన్న రూమర్ మొత్తం ప్రక్రియనంతటిని చిన్నాభిన్నం చేస్తుందని, అన్ని రకాల ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకుంటూ పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. 125 పరీక్షా కేంద్రాల్లో 25,411 మంది విద్యార్థులు పరీక్షలను రాస్తున్న నేపథ్యంలో సమస్యాత్మక పరీక్షా కేంద్రాలుగా గుర్తించిన 6 సెంటర్లపై ప్రత్యేక దృష్టి సారించి, అదనపు పోలీస్ బలగాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కాంపౌండ్ వాల్ లేని పాఠశాలల్లో బారీ కేడింగ్ ఏర్పాటు చేసి అనధికారిక వ్యక్తులెవరిని కేంద్రాల్లోకి అనుమతించకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. పరీక్షలకు గైర్హాజరైన విద్యార్థుల ప్రశ్నాపత్రాలు అల్మారాలో జాగ్రత్తగా భద్రపరిచేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి పుల్లయ్య, డిఇఒ అనురాధ, చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంట్, కస్టోడియన్ అధికారులు, ఎంఇఒలు పాల్గొన్నారు.

గేట్‌లో అవుకు విద్యార్థికి 384వ ర్యాంకు

ప్రజాశక్తి - అవుకు

సాత్రి ప్రమోద్ కుమార్

అవుకు పట్టణానికి చెందిన విద్యార్థి సాత్రి ప్రమోద్ కుమార్ ఆలిండియా గేట్ ఫలితాల్లో 384వ ర్యాంకు సాధించాడు. సాత్రి రామయ్య, అనురాధ దంపతుల రెండవ కుమారుడు సాత్రి ప్రమోద్ కుమార్ ఒకటో తరగతి నుండి హైదరాబాద్‌లోని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్లో విద్యను అభ్యసించాడు. పదవ తరగతి ఫలితాల్లో 93.8 ఉత్తీర్ణత సాధించి బాసర ట్రిపుల్ ఐటీలో సీటు సాధించాడు. సిఎస్‌సి విభాగంలో 92.4 శాతం ఉత్తీర్ణత సాధించాడు. ఫిబ్రవరిలో దేశవ్యాప్తంగా నిర్వహించిన గేట్ ఎంట్రెన్స్ పరీక్షకు 8 లక్షల మంది విద్యార్థులు హాజరవ్వగా ఇందులో సాత్రి ప్రమోద్ కుమార్ 384వ ర్యాంకు సాధించాడు. ప్రమోద్ కుమార్ తండ్రి సాత్రి రామయ్య ప్రముఖ ఛానల్లో బనగానపల్లె నియోజకవర్గం రిపోర్టర్‌గా పని చేస్తున్నారు. ప్రమోద్ కుమార్ ర్యాంకు సాధించడం పట్ల పలువురు అభినందనలు తెలియజేశారు.

రోడ్డు ప్రమాదంలో వాలంటీర్ మృతి

ప్రజాశక్తి - మహానంది

మండలంలోని సీతారామపురం గ్రామానికి చెందిన వాలంటీర్ గౌతమ్ (28) రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. బంధువులుత తెలిపిన వివరాల మేరకు.. వాలంటీర్ గౌతమ్ తన సొంత పనిమీద మంగళవారం రాత్రి బైక్‌పై నంద్యాలకు వెళ్లి తిరిగి వస్తుండగా నూనెపల్లి ప్రధాన రహదారిలో ఆవులు అడ్డురాగా వాటిని తప్పించబోయి వాటిని ఢీకొట్టాడు. ద్విచక్ర వాహనం అదుపుతప్పి గౌతం కింద పడడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే అతడిని హదయా ఇన్ ఆసుపత్రిలో చేర్పించారు. కోలుకోలేక బుధవారం మృతి చెందాడు.

పంట నమోదు వివరాలపై గ్రామసభ

ప్రజాశక్తి - సిరివెళ్ల

మండలంలోని ఎర్రగుంట్ల గ్రామంలో రబీ పంటల నమోదు వివరాలపై వ్యవసాయ అధికారి సుధాకర్ ఆధ్వర్యంలో గురువారం గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామ సభకు జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రావు హాజరై మండలంలో వేసిన ఆయా పంటలు, నమోదుపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఈఓలు, ఎంపీఈవోలు, రైతులు పాల్గొన్నారు.

పంట నమోదును పరిశీలిస్తున్న దృశ్యం

విలేకరులతో మాట్లాడుతున్న ఆర్‌డిఒ దాస్

మట్టి అక్రమ తవ్వకాల నియంత్రణ బాధ్యత మాది కాదు

- ఆర్‌డిఒ దాసు

ప్రజాశక్తి - బండి ఆత్మకూరు

ఎర్రమట్టి అక్రమ తవ్వకాల నియంత్రణ తమ బాధ్యత కాదని ఆత్మకూరు ఆర్డీవో దాసు తెలిపారు. గురువారం మండల రెవెన్యూ కార్యాలయంలో లోకాయుక్తలో అందిన ఫిర్యాదులపై స్థానిక మండల తహాశీల్దార్ కార్యాలయంలో ఆయన విచారణ చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలో అక్రమంగా తరలిస్తున్న ఎర్రమట్టి నియంత్రణ తమ పరిధిలో లేదని, వాటి నియంత్రణ గనులశాఖ అధికారుల సంభందం అని ఆయన తెలిపారు. గనుల శాఖ దగ్గర పర్మిషన్ తీసుకొని స్థానిక పంచాయతీ కార్యదర్శి ఆదేశాలతో మాత్రమే రవాణా చేయాలని తెలిపారు. జగనన్న కాలనీలో మౌలిక వసతుల కల్పనల భాగంగా మండలంలో అవరసమైన మొరుసు తరలించడానికి తామే అనుమతిస్తామని చెప్పారు. కానీ జగనన్న కాలనీ పేరు చెప్పి ఇతరులకు అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్న వారిపై స్థానిక పోలీసులతో కేసులు నమోదు చేస్తారని తెలిపారు. లోకాయుక్తలో ఫిర్యాదుల మేరకు గ్రామానికి చెందిన జి పాలెం గ్రామానికి చెందిన అర్జీలపై ఆయన స్థానిక అధికారు లతో విచారణ చేపట్టారు. కార్యక్రమంలో డిప్యూటీ తహాశీల్దార్ హరిత, రీసర్వే డిప్యూటీ తహాశీల్దార్ సౌజన్య, ఆర్ఐ సుప్రియ, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులను తనిఖీ చేస్తున్న పిడి రాంచంద్రారెడ్డి

ప్రతి ఒక్కరికీ 'ఉపాధి' కల్పించాలి : పిడి

ప్రజాశక్తి - బండి ఆత్మకూర్

మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో గ్రామాల్లో ఉండే ప్రతి కుటుంబానికి పనులు కల్పించాలని డ్వామా పిడి రామచంద్ర రెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని ఎర్రగుంట్ల గ్రామంలో వద్దెల వాగులో పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రజలు పనులు లేక వేసవికాలంలో వలసలు వెళ్లే వారికి ఉపాధి హామీ పనులు కల్పించాలని, వలసలు లేకుండా నివారించాలని ఉపాధి హామీ సిబ్బందిని ఆదేశించారు. అనంతరం ఉపాధి హామీ కూలీల హాజరును పరిశీలించి, కూలీలకు మస్టర్లు వేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ వసుధ, ఈసి వరదరాజులు, టెక్నికల్ అసిస్టెంట్ రాంగోపాల్, ఫీల్డ్ అసిస్టెంట్ సుబ్బన్న, తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

అభివృద్ధి నిల్.. అప్పులు ఫుల్ అన్నట్లుగా బడ్జెట్ : సిపిఎం

ప్రజాశక్తి - ఆత్మకూరు

అసెంబ్లీలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ప్రవేశపెట్టిన బడ్జెట్ అభివృద్ధి నిల్.. అప్పులు ఫుల్ అన్నట్టు ఉందని సిపిఎం పట్టణ కార్యదర్శి ఏ. రణధీర్, పట్టణ నాయకులు డి. రామ్ నాయక్, ఏ. సురేంద్ర, రోషణవలిలు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడ్జెట్లో వ్యవసాయానికి తగిన ప్రోత్సాహం లేదు అన్నారు. కంటి తుడుపుగానే ప్రాజెక్టులకు నిధులు కేటాయించారన్నారు. అగ్రిగోల్డ్ బాధితులకు కేటాయింపులు చూపించలేదలని అన్నారు.

టిడిపి నేతలకు నాయకుల పరామర్శ

ప్రజాశక్తి - చాగలమర్రి

మండల కేంద్రంలో భూమా అఖిలప్రియ ఆదేశాల మేరకు కాకరవాడ హుస్సేన్, వారి కుటుంబ సభ్యులను తెలుగుదేశం పార్టీ నాయకులు నంద్యాల పార్లమెంట్ స్పోక్ పర్సన్ చల్లా నాగరాజు, నంద్యాల పార్లమెంట్ నాయకులు కొలిమి హుస్సేన్ వలి, షరీఫ్, టిఎన్‌టియు రాష్ట్ర కార్యదర్శి గుత్తి నరసింహులు, మైనార్టీ నాయకులు రఫీయుద్దీన్ వారి ఇంటికి వెళ్లి పరామర్శించి సంఘీభావం తెలియజేశారు. హుస్సేన్‌పై తప్పుడు కేసు బనగించడం అన్యాయమని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తమ కుటు ంబానికి అన్ని విధాలుగా అందరం అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వీరారెడ్డి భాస్కర్ రెడ్డి అబ్దుల్లా, అజీమ్, అలంసా మౌలాలి, కామిశెట్టి రమేష్, కసినేని ఓబులేసు, కొలిమి సోను, అష్రఫ్ తదితరులు పాల్గొన్నారు.

ఆదాని కుంభకోణంపై విచారణ కమిటీ వేయాలి : సిపిఎం

ప్రజాశక్తి - నందికొట్కూరు

ఆదాని కుంభకోణంపై హిండెన్ బర్గ్ నివేదికపై జాయింట్ పార్లమెంటు కమిటీ వేసి విచారణ చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం నాగేశ్వరావు డిమాండ్ చేశారు. గురువారం నందికొట్కూరు సిపిఎం కార్యాలయంలో పార్టీ ప్రజాసంఘాల కార్యకర్తల సమావేశం పి వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం నాగేశ్వరావు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆదాని ఆస్తులు రూ.14 లక్షల కోట్లు పెరిగాయని వారు ఆరోపించారు. కరోనా వల్ల దేశంలోని కోట్లాదిమంది ప్రజలు ఉపాధి లేక ప్రజలు దివాలా తీస్తే.. ఆదాని మాత్రం కోట్ల ఆస్తులు పోగుపడ్డాయని అన్నారు. ఆదాని కుంభకోణంపై విచారణ చేయాలని దేశంలోని 18 ప్రతిపక్ష పార్టీల ఎంపీలు 200 మంది ఢిల్లీ ఈడి కార్యాలయం దగ్గరికి వినతిపత్రం సమర్పించేందుకు వెళ్లగా రెండు వేల మంది పోలీసులతో అడ్డుకోవడం విచారకరమన్నారు. నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతిపక్ష పార్టీల నాయకులపై ఈడి, సిబిఐ దాడులు పెరిగాయని వారు ఆరోపించారు. మోడీకి చిత్తశుద్ధి ఉంటే ఆదాని కుంభకోణంపె విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం నాయకులు కె భాస్కర్ రెడ్డి, పి ఫకీర్ సాహెబ్, టి గోపాలకృష్ణ, కే ఆంజనేయులు, నరసింహులు, ఏసన్న, నాగ స్వామి, ఈ.మధు, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎం. నాగేశ్వర రావు

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్

ప్రజాశక్తి-డోన్

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని డోన్ మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ అన్నారు. గురువారం డోన్ పట్టణంలోని స్థానిక నెహ్రూనగర్ మున్సిపల్ పార్కులోని డోన్ మున్సిపల్ కౌన్సిల్ ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పొదుపు లక్ష్మి మహిళలకు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా డోన్ మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో పులివెందుల తర్వాత గతంలో ఎప్పుడు లేకుండా ఉన్న అభివృద్ధిని డోన్‌లో ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి సహకారంతో అభివృద్ధిని చేసుకోవడం జరిగిందన్నారు. రాజకీయాలకు అతీతంగా డోన్‌ని అభివృద్ధి చేసుకోవడం ఎంతో సంతోషించదగ్గ విషయం అన్నారు. అనంతరం ఆటలో పోటీల్లో 300 మంది పొదుపు లక్ష్మి మహిళలు పాల్గొనగా అందులో 17 మంది మహిళలు గెలు పొందారు. స్టార్ మహిళ ప్రోగ్రాంలో యు.రామేశ్వరి, ఇంద్రజలు గెలుపొం దారు. లెమన్ స్పూన్ ఆటలో జి.కీర్తి,యు.భవాని,సాహిన్ కౌసర్‌లు గెలుపొందారు. మ్యూజికల్ చైర్స్‌లో ఆర్.రమ, ఎన్. మంజుల, స్నేహలతలు గెలుపొందారు. వాటర్ మెలన్ ప్రోగ్రాంలో ఎస్.సాధిక, కె.లక్ష్మీదేవి, ఇ.లక్ష్మి లు గెలుపొందారు. బెలూన్ గేమ్‌లో వి.పూజిత, డి. రబియా, ఇ.సువర్ణలు గెలుపొం దారు. షాట్‌పుట్ గేమ్‌లో కె.ఇంద్రజ, వి.రామేశ్వరి, సుగుణల గెలుపొందారు. గెలుపొందిన పొదుపు లక్ష్మి మహిళలకు మెమొంటోలతో పాటు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రేగటి రాజశేఖర్ రెడ్డి,మున్సిపల్ వైస్ చైర్మన్ ఎస్ఎండి జాకీర్ హుస్సేన్,సీనియర్ న్యాయ వాది ఎం. నాగభూషణ్ రెడ్డి,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రామచంద్రుడు, కౌన్సిలర్లు ఆర్ట్ రమణ,దారా హరినాథ్ రెడ్డి,రైల్వే నాగేంద్ర,మిట్టా ఉమామహేశ్వరి,బోయ సుమలత, పాలుట్ల మీనాక్షి, ఫాతిమాబి,సుంకన్న,పిఈటి మోహన్, వైసిపి నాయకులు మిట్టారవి తదితరులు పాల్గొన్నారు.

ఆటల పోటీలో గెలుపొందిన మహిళలకు బహుమతులను అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్

గురుకుల ప్రవేశానికి దరఖాస్తులు

ప్రజాశక్తి - పగిడ్యాల

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలలో ప్రవేశానికి దరఖాస్తులు చేసుకోవాలని లక్ష్మాపురం అంచ సమీపాన ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్స్‌పల్ వెంకటరమణమ్మ గురువారం తెలిపారు. ఈ సంరద్భంగా ప్రిన్సిపల్ మాట్లాడారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరానికి, 5వ తరగతి ప్రవేశ పరీక్షకు అర్హులైన విద్యార్థిని, విద్యార్థులు ధరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఈ నెల 24 లోపు అన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. దరఖాస్తులు చేసుకున్న వారికి ఏప్రిల్ 23వ తేదిన 5వ తరగతి విద్యార్థులకు ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు, ఇంటర్ వారికి సాయంత్రం 2 గంటల నుండి 4:30 నిమిషాల వరకు పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు.

ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు ప్రారంభం

ప్రజాశక్తి - నందికొట్కూరు

పట్టణంలో గురువారం ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షల నిమిత్తం నాలుగు సెమిస్టర్‌లను ప్రభుత్వ జూనియర్ కాలేజ్, బసిరెడ్డి కాలేజ్, వైష్ణవి కాలేజ్, శ్రీ నంది జూనియర్ కాలేజ్ పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. ద్వితీయ సంవత్సరం మొత్తం 1221 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 43 మంది హాజరు కాలేదు. పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు అరగంట ముందే చేరుకున్నారు.

మెనూ ప్రకారం భోజనాలు వడ్డించాలి

ప్రజాశక్తి - బండి ఆత్మకూర్

ప్రభుత్వం సూచించిన మెనూ ప్రకారము పాఠశాల విద్యార్థులకు భోజనాలు వడ్డించాలని ఇఒఆర్‌డి శ్రీనివాసులు తెలిపారు. గురువారం మండలంలోని ఈర్నపాడు గ్రామంలో జిల్లా పరిషత్ హైస్కూల్ మధ్యాహ్నం పరిశీలించి అక్కడే భోజనం చేసి తనిఖీ చేశారు. వంట ఏజెన్సీ సభ్యులతో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సూచించిన మెనూ ప్రకారం ప్రతిరోజు భోజనం వడ్డించాలని ఆయన తెలిపారు. నాణ్యత ప్రమాణాలకు పౌష్టికార లోపం లేకుండా విద్యార్థిని విద్యార్థులకు భోజనాలు అందించా లని ఆయన కోరారు. సర్పంచ్ దొర్నిపాటి వెంకట లక్ష మ్మ, వైసిపి సీనియర్ నాయకులు పిట్టం పెద్ద రామ సుబ్బారెడ్డి (పెద్దన్న), వైసిపి నాయకులు దొర్నిపాటి రమణయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పంట నమోదులో తప్పులను సరిచేసుకోండి : ఎఒ

చాగలమర్రి : మండలంలో రబీ పంట కాలానికి సంబంధించి ఈ పంట నమోదు చేసుకున్న రైతులు వాటి జాబితాలో ఏదైనా తప్పోప్పులుంటే ఈనెల 17లోపు సరి చేసుకోవాలని ఏవో రంగనేతాజీ తెలియజేశారు. మండలంలోని పెద్దబోధనం గ్రామంలోని రైతు భరోసా కేంద్రాన్ని గురువారం ఆయన తనిఖీ చేశారు. రైతు భరోసా కేంద్రంలో సామాజిక తనిఖీలో ఉంచిన జాబితాను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఈ పంట నమోదులో ఏవైనా తప్పులుంటే గుర్తించి వెంటనే రైతు భరోసా కేంద్రాల్లో సరి చేసుకోవాలని సూచించారు.

శపక్ తక్రా బ్రోచర్ విడుదల

ప్రజాశక్తి - నందికొట్కూర్

పట్టణంలో శ్రీ నవనంది స్కూల్ గ్రౌండ్ నందు ఈ నెల 18,19 తేదీలలో నిర్వహించే ఎపి 33వ సీనియర్ శపక్ తక్రా ఛాంపియన్ షిప్ బ్రోచర్‌ని కర్నూలు, నంద్యాల జిల్లాల శపక్ తక్రా అసోసియేషన్ టోర్నమెంట్ కమిటీ చైర్మన్ బద్దుల శ్రీధర్, జి.శ్రీనివాసులు ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి గురువారం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ కమిటీ చైర్మన్ బద్దుల శ్రీధర్, సీనియర్ ఫిజికల్ డైరెక్టర్ శంకర్ రెడ్డి, కౌన్సిలర్‌లు హమీద్ మియ్యా, కాటెపోగు చిన్న రాజు, విఆర్ శ్రీను, పట్టణ సోషల్ మీడియా కో-కన్వీనర్ బ్రహ్మయ్య, సుబ్బన్న తదీతరులు పాల్గొన్నారు.

పాడి రైతుల సంక్షేమానికి విజయ డెయిరి కృషి

ప్రజాశక్తి - బేతంచర్ల

విజయ డెయిరి పాడి రైతుల సంక్షేమానికి కృషి చేస్తుందని కర్నూలు మిల్క్ యూనియన్ డిప్యూటీ డైరెక్టర్ ఏవికె అన్నారు. బేతంచర్ల మండల పరిధిలోని గొల్లగుట్ట గ్రామంలో పాడి రైతులకు సొసైటీ అధ్యక్షులు నాగబ్రహ్మం ఆచారి ఆధ్వర్యంలో బోనస్‌ను 32 మంది పాల ఉత్పత్తి దారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బనగానపల్లె విజయ్ డైరీ మేనేజర్పిపి వి మధుసూదన్ బాబు, గోలగుట్ట పాడి రైతులు పాల్గొన్నారు.

పరిశుభ్రమైన పల్లెగా తీర్చిదిద్దుతాం

- సర్పంచ్ షేక్ షబ్బీర్

ప్రజాశక్తి - బండి ఆత్మకూర్

పరిశుభ్రమైన పార్నపల్లిగా తీర్చిదిద్దడమే ధ్యేయమని పార్లపల్లి సర్పంచ్ షేక్ షబ్బీర్ అహ్మద్ తెలిపారు. గురువారం గ్రామంలోని మురికి కాలువలను శుభ్రం చేయడం, బ్లీచింగ్ చల్లడం ప్రధాన వీధులను పూడ్చడం, తాగునీటి సరఫరా తదితర పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలు సహకరించి ఇళ్ల వద్ద ఉన్న చెత్తను పారిశుధ్య కార్మికులకు అందించాలని పేర్కొన్నారు. సమస్యలు ఉంటే గ్రామ సచివాలయంలో సంప్రదించాలని సూచించారు. ఈ

మల్లన్న హుండీ ఆదాయం రూ. 2.87 కోట్లు

ప్రజాశక్తి - శ్రీశైలం

శ్రీ శైలక్షేత్రంలో స్వామి అమ్మవారికి భక్తులు గత 22 రోజులలో హుండీలలో చెల్లించుకున్న కానుకలను గురువారం లెక్కించారు. శాశ్వత కళ్యాణ మండపంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి లవన్న ఆధ్వర్యంలో కానుకలను లెక్కించారు. ఈ హుండీలో నగదు రూ. 2,87,01,092లు రాబడి లభించింది. నగదుతో పాటు 162 గ్రాములు బంగారం, 7 కేజీల 110 గ్రాములు వెండి, విదేశీ కరెన్సీలు యుఎస్ఏ డాలర్లు 191, కెనడా డాలర్లు 110, ఖతార్ డాలర్లు 4, ఇంగ్లాండ్ డాలర్లు 35, మలేషియా రింగ్ ట్స్ -7 మొదలైన విదేశీ కరెన్సీలు లభించాయి. ప్రతిష్టమైన భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరాల మధ్య లెక్కింపులో శివసేవకులు, తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణ కట్టను డార్మెంటరీలను పరిశీలించిన ఇఒ

ఉగాది ఉత్సవాల ఏర్పాట్ల పరిశీలనలో భాగంగా గురువారం కళ్యాణకట్టను శివ దీక్ష శిబిరాలు, పలుచోట్ల మరుగుదొడ్ల డార్మెంట్రీలను దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎస్ లవన్న గురువారం పరిశీలించారు. అన్ని విభాగాధిపతులతో కలిసి అందరూ సమన్వయంతో ఉగాది ఉత్సవాలకు విధులు నిర్వర్తిస్తూ వచ్చే భక్తులకు అసౌకర్యాలు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఇఒ సిబ్బందికి సూచించారు. కళ్యాణకట్టలో సుచిశుభ్రతను పాటించి, కేశఖండనకు వచ్చే భక్తులు అధిక సమయం వేచి ఉండకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. డార్మెంటీలలో అవసరమైన మరమ్మతులు వెంటనే చేయించాలని ఇంజనీరింగ్ విభాగాన్ని ఆదేశించారు. డార్మెంటరీలలో ఫ్యాన్లు విద్యుత్ దీపాలు సక్రమంగా పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం శివదీక్ష శిబిరాలను పరిశీలించారు. మహాశివరాత్రి సమయంలో పెండాల్స్ వేసినట్లుగానే ఉగాది మహోత్సవాల్లోనూ పెండాల్సి వేయాలని సూచించారు. శివ దీక్ష శిబిరాలలో భక్తులు స్నానాలు ఆచరించేందుకు అనుకూలంగా కుళాయిలను ఏర్పాటు చేయాలన్నారు. నిరంతరం నీరు సరఫరా అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామకృష్ణ, ఏఈఓ పనిదరప్రసాద్, శ్రీశైలం ప్రభ ఎడిటర్ డాక్టర్ అనిల్ కుమార్, ఇంజనీర్లు రాజేశ్వరరావు, రంగ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

సంత మార్కెట్ వేలంపాట - పెరిగిన ఆదాయం

ప్రజాశక్తి - పగిడ్యాల

నెహ్రూనగర్ గ్రామ పంచాయతీకి సంత మార్కెట్, బండి మెట్ట వేలంపాటలో ఆదాయం పెరిగిందని ఇఒఆర్‌డి పుల్లయ్య తెలిపారు. గురువారం ఇఒఆర్‌డి పుల్లయ్య ఆధ్వర్యంలో నెహ్రూనగర్ గ్రామ పంచాయతీ ఆవరణలో సంత మార్కెట్, బండి మెట్ట వేలంపాట నిర్వహించారు. ఈ సందర్భంగా ఇఒఆర్‌డి మాట్లాడారు. 2023-24 సంవత్సరానికి గాను సంత మార్కెట్,బండి మెట్ట వేలంపాట నిర్వహించడం జరిగిందన్నారు. ఈ వేలంపాటలో ఆరు మంది పాల్గొనగా లక్ష్మీనారయణ రూ 83200లకు బండి మెట్ట, సంత మార్కెట్ వేలంపాటను కైవసం చేసుకున్నారని తెలిపారు. గత సంవత్సరం రూ 64 వేలకు వేలంపాట పాడారన్నారు. గత సంవత్సరంతో పోల్చుకుంటే ఈ సంవత్సరం రూ 19200 అధిక ఆదాయం వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వీరన్న యాదవ్, సర్పంచు రాజేశ్వరి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



వేలం వేస్తున్న ఇఒఆర్‌డి

నవధాన్య విత్తనాల సాగు చేసుకోవాలి

- ప్రకృతి వ్యవసాయ జిల్లా అధికారి నరేంద్ర రెడ్డి

ప్రజాశక్తి - కొత్తపల్లి

గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న రైతులు నవధాన్య విత్తనాల సాగు చేసుకోవాలని ప్రకృతి వ్యవసాయ జిల్లా అధికారి నరేంద్ర రెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని పాలెం చెరువు గ్రామంలో నవధాన్యాల విత్తనాల సాగులో భాగంగా రైతు రాజు నాయక్ పొలంలో 30 రకాల విత్తనాలతో విత్తన గుళికలు వేయటం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పొలాల్లో పలు రకాల పంటలు వేయడంతో పాటు పంటల మార్పిడి కూడా చేసుకోవాలన్నారు. అలాగే 30 రకాల విత్తనాలు వేయటం వల్ల నేల సారవంతం అవుతుందని రైతులకు తెలిపారు. ఈ విధానం వల్ల భూమికి కావలసిన పోషకాలు అందుతాయన్నారు. అలాగే ఎండ కాలంలో ఎండ నేరుగా భూమిని తగలటం వల్ల భూమిలో సూక్ష్మ జీవులు చనిపోకుండ ఉంటాయన్నారు. నేలలో నీటి నిల్వ సామర్థ్యం పెంచడంతోపాటు జీవ వైవిధ్యం పెరుగుతుందని తెలిపారు. అలాగే ఎండా కాలంలో నవధాన్యాలు వేయటం వల్ల నేలలో పోషకాలు పెరిగి ఖరీఫ్‌లో వేసే పంటలు మంచి దిగుబడి వస్తుందని తెలిపారు. కనీసం 5 మంది రైతులతో విత్తన గుళికలు చేసి వేపించాలని తెలిపారు. అలాగే విత్తన గుళికలు చేసి విత్తనాలు వేయటం వల్ల విత్తనం వర్షం పడినప్పుడు విత్తనం మొలకెత్తే సామర్థ్యం వస్తుందని అలాగే విత్తనం చెడి పోకుండా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడి పీఎం సలాం, ఏఈఓ వెంకట నారాయణ, విఎఎ జహీద్ బాషా, ఎస్ఆర్పి నరేంద్ర గౌడ్, ఎంటి సయ్యద్ బాషా, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

పొలంలో విత్తనాలు వేస్తున్న దృశ్యం

వివేకానంద పాఠశాలలో సైన్స్‌ఫెయిర్

విద్యార్థుల ప్రతిభ అభినందనీయం - తహాశీల్దార్, ఎంపిడిఒ

ప్రజాశక్తి - పాములపాడు

పాములపాడులోని శ్రీ వివేకానంద విద్యార్థులు సైన్స్ ఫెయిర్ ప్రదర్శనలో విద్యార్థుల ప్రతిభ హర్షణీయం అని తాసిల్దార్ రత్న రాధిక, ఎంపీడీవో సుమిత్రమ్మ, మండల వైద్య అధికారిని నాగలక్ష్మి దేవి అన్నారు. గురు వారం శ్రీవి వేకానంద పాఠశాలలో నిర్వహించిన సైన్స్‌ఫెయిర్‌లో తాసిల్దార్ రత్న రాధిక, ఎంపీడీవో సుమిత్రమ్మ, మండల వైద్య అధికారిని నాగలక్ష్మి దేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాసిల్దార్ రత్న రాధిక మాట్లాడుతూ మేధావులంతా గ్రామీణ ప్రాంతం నుంచి రాష్ట్ర, దేశ నాయకులుగా, శాస్త్రవేత్తలుగా ఎదిగారన్నారు. ఎంపీడీవో సుమిత్రమ్మ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలోని పాఠశాలలో సైన్స్ ఫెయిర్ నిర్వహించడం అభినందనీయమన్నారు. మండల వైద్యాధికారిని నాగలక్ష్మి దేవి మాట్లాడుతూ శిశువు నిర్మాణ దశలను వివరించడం అభినందించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఆర్ ఎస్ ఆర్ గోపాల్, అడ్మినిస్ట్రేటర్ దేవిక, ఉపాధ్యాయులు అన్వర్, సురేంద్ర, అప్సర అలీ హబీబుల్లా, షాజహాన్, బాలకృష్ణమ్మ, జ్యోతి, మణిశ్రీ, జయలక్ష్మి, సిరివెన్నెల హరిత, బాలాజీ, అగ్రో ఏజెన్సీ ప్రొప్రైటర్ మధుసూదన్ రావు, విద్యార్థులు పాల్గొన్నారు.

సైన్స్‌ఫెయిర్‌లో ప్రదర్శనలను తిలకిస్తున్న దృశ్యం

IN THE COURT OF PRINICIPAL JUNIOR CIVIL JUDGE : DHONE
E.P.NO.293/2016 IN O.S.NO. 274/2013

K.Prameelamma ...Decree - Holder

V/s

P.K.Amarnath Reddy Since died
Rep by his L.Rs P.K.Thulasi Kumari
and two Others ...Judgment - Debtor

NOTICE UNDER ORDER 21 & RULE 66 OF C.P.C.

TO
J.Dr. No. 1: P.K. Thulasi Kumari
W/o Late P.K. Amarnath Reddy,
J.Dr. No. 2: P.K. Jayasimha Reddy,
S/o Late P.K. Amarnath Reddy,
J.Dr. No. 3: P.K.Prema Kumar Reddy,
S/o Late P.K. Amarnath Reddy,
J.Drs No(2) and (3) are minors rep by their mother P.K.Thulasi Kumari, All are residents of Payasam Ranga Redy Palli (PR Palli) Village, Peapully Mandal, Nandyla Dist.

పై తెలిపిన అమలు అర్జీ నందు డిక్రీ హోల్డర్ స్థిరాస్థి జప్తికోరి స్థిరాస్తి యొక్క విక్రయమునకు గాను దాఖలు చేసి వున్నాడు. గనుక విక్రయ ప్రకటన యొక్క షరతులను నిర్ణయించుటకు గాను తేది: 29-03-2023 న కుదుర్చబడినదని ఇందువలన మీకు తెలుపడమైనది. మీకు ఆక్షేపణలు వున్న ఎడల 29-03-2023వ తేది ఉదయం 10 గంటలకు పై కోర్టు ఎదుట హాజరై తెలుపుకోవలయును. లేని ఎడల మీ పరోక్షమున తీర్మానము చేయబడునని తెలుపడమైనది.

(BY ORDER OF COURT)

వాయిదా తేది : 29-03-2023

KANALA MAHESH,
Advocate for Decree - Holder,
Dhone - 518222, Nandyla Dist.
Cell No. 9441656595

పాదయాత్రికులకు మజ్జిగ పంపిణీ

పాదయాత్రికులకు మజ్జిగను పంపిణీ చేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - పాములపాడు

శ్రీశైలానికి పాదయాత్ర చేస్తూ వెళుతున్న కన్నడ భక్తులకు పాములపాడు పోలీస్ స్టేషన్ నందు ఎస్సై అశోక్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీని గురువారం ఏర్పాటు చేశారు. మజ్జిగ పంపిణీ కార్యక్రమంలో ఏఎస్ఐ యేసయ్య, కానిస్టేబుల్ రామేశ్వర్, టవశ్వర్ పాల్గొన్నారు.

సిపిఎం ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

మండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయం ప్రధాన రహదారి నందు కాలినడక భక్తులకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. దీంతో భక్తులు దాహార్తిని తీర్చుకొని, బాటిళ్లలో నీటిని నింపుకొని వెళ్లారు. ఈ చలివేంద్రం కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సామన్న, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు బాలయ్య, ప్రజాశక్తి డివిజన్ ఇంచార్జి హనుమంతు పాల్గొన్నారు.

చలివేంద్రంలో నీరు తాగుతున్న భక్తులు

ఆత్మకూర్ : పొట్టి శ్రీరాములు చిత్రపటానికి నివాళ్లు అర్పిస్తున్న దృశ్యం

ధీరోదాత్తుడు పొట్టి శ్రీరాములు

నందికొట్కూరు : పొట్టి శ్రీరాములు విగ్రహంకు మున్సిపల్ కమిషనర్ పి కిషోర్, మున్సిపల్ ఆర్ ఐ లు రంగన్న, విక్రమ్, ప్రసాద్, దామోదర్ రెడ్డి, పూలమాలవేసి నివాళులర్పించారు. మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ తెలుగువారి కోసం చేసిన ప్రాణత్యాగం మరువరానిదన్నారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు విగ్రహమునకు పాలాభిషేకం, పూలమాలలతో ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా శ్రీశైలంనకు వివిధ రాష్ట్రాల నుండి పట్టణం మీదుగా కాలినడకన వెళ్తున్న భక్తులకు పట్టణ ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు వీరబొమ్మ శ్రీనివాసులు పర్యవేక్షణలో, మజ్జిగ ప్యాకెట్స్, బిస్కెట్స్ ప్యాకెట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వీర బొమ్మ సత్యనారాయణ, దిండుకూర్తి నాగేశ్వరావు, భీమిశెట్టి జయ రామకృష్ణ, గ్రందే కృష్ణమూర్తి, ఆర్వేటి సుబ్రహ్మణ్యం, కల్కి శ్రీనివాసులు, సేగు నాగరాజు, కొప్పరపు నాగరాజు, రిటైర్డ్ ఎంఈఓ ఆంజనేయులు, మాకం సుబ్బారావు, పార్థసారథి, బలుసా నాగరాజు, భీమిశెట్టి మురళీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు. **ఆత్మకూర్ :** పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలను స్థానిక కన్యకా పరమేశ్వరి దేవాలయం నందు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం నాయకులు పువ్వాడి భాస్కర్, సేగు వేణు, కృష్ణమూర్తి, తదితరులు మాట్లాడారు. ఆర్యవైశ్య యువజన సంఘం నాయకులు పాల్గొన్నారు. **చాగలమర్రి :** ఆంధ్ర రాష్ట్ర అవతరణ కేసం ఆమరణ దీక్ష చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతిని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. పట్టణంలోని గాంధీసెంటర్‌లో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఉమ్మడి ఆంధ రాష్ట్ర అవతరణకు పొట్టి శ్రీరాములు చేసిన కృషిని పలువురు కొనియాడారు. వాసవి డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ షాబుద్ధిన్ ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తొమ్మండ్రు మల్లికార్జున,గుత్తి నర్సింహులు,బచ్చు వెంకటరమణ, సుబ్ర మణ్యం, బోనాథం రవి,మేడా ప్రసాద్,ప్రభాకర్,బాలక్రిష్ణ,మిట్టా రాజా, క్రిష్ణయ్య,ఎన్ఎస్ఎస్ అధికారి మహేశ్వరయ్య,తదితరులు పాల్గొన్నారు. **చల్లా నాగరాజు నివాసంలో..** పొట్టి శ్రీరాములు చిత్రపటానికి చల్లా నాగరాజు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చల్లా నాగరాజు, గుత్తి నరసింహుడు భాస్కర్ రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టైలర్ మహబూబ్ బాషా, కామిశెట్టి రమేష్, చోటు, కసినేని ఓబులేసు, మోహన్, తదితరులు పాల్గొన్నారు. **బేతంచెర్ల :** ఆంధ్ర రాష్ట్రం కోసం అమరజీవి పొట్టి శ్రీరాములు సేవలు చిరస్మరణీయమని వాసవి, లలిత క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు సూర్య బళ్లానీ, జీవీఎస్ గుప్తా అన్నారు. బేతంచెర్ల పట్టణంలోని పాత బస్టాండ్ నందు శ్రీరాములు జయంతి సందర్భంగా వాసవి, వనితా క్లబ్ ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బాటసారులకు ప్రజలకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో వనితా క్లబ్ సెక్రటరీ ఉమాదేవి, నాగమణి, లావణ్య, సులోచన, తులసి, రామసుబ్బమ్మ, సుభాషిని, సుశీలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ ఆళ్లగడ్డ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O. S. No.121/2021

బోయ శ్రీనివాసులు ....వాది

V/S

మంగలి బుచ్చయ్య,
వయస్సు 42 సంవత్సరాలు,
S/o. శీలన్న M
హిందూ బిజినెస్,
H.No.1-2-114/1, పాలసాగరం రోడ్డు,
ఆళ్లగడ్డ టౌన్ & మండలం కర్నూలు జిల్లా.
... ప్రతివాది

ప్రతివాది కి దావా సమన్లు

పై నెంబరు గల దావాలో వాది, ప్రతివాది పై ప్రొంసరీ నోటు బాకీ మొత్తం రాగోరి పై కోర్టులో దావా దాఖలు చేసి ఉన్నారు. కావున నీవు 26-04-2023 వ తేదీన ఉదయం 10:30 గంటలకు పై కోర్టు యందు నీవు స్వయంగా గాని, వకీలు ద్వారా గాని హాజరై నీ యొక్క ఆక్షేపణలు తెలుపుకోవలెను లేని యెడల దావా నీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా : 26-04-2023

శ్రీ పి.రామచంద్ర యాదవ్,
పిటీషనర్ తరపున న్యాయవాది,
ఆళ్లగడ్డ.
సెల్ నెం.6301007328